AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure

twitter aashithanews | akshithatelugudaily

శనివారం, ఆగస్టు 30, 2025 | సంపుటి : 15 సంచిక : 292 | పేజీలు : 8+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

# జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం



## చంద్రయాన్ మిషన్‌కు కలసి పరిశోధనలు

### రెండు దేశాల అంగీకారం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** అంతరిక్షరంగంలో గొప్ప విజయాలు సాధిస్తోన్న భారత్ కీలక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్ కోసం జపాన్‌తో కలిసి పనిచేయనుంది. ఇందుకోసం ఇరుదేశాల అంతరిక్ష సంస్థలు కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. రెండు ఆసియా దేశాల మధ్య పెరుగుతోన్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యానికి ఈ ప్రకటన మిగతా 2లో..

# ఆ నష్టం కేంద్రమే భరించాలి

## రాష్ట్రాల ఆదాయానికి దెబ్బ తగలొద్దు

### జీఎస్టీ కౌన్సిల్ భేటీలో పలురాష్ట్రాల ఆర్థిక మంత్రుల డిమాండ్



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలు సుమారు రూ. 1.5కోట్ల నుండి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన మిగతా 2లో..



# మెరుగైన బోధన సాగాలి



## విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి

### విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి

### ఒకే విభాగం పరిధిలోకి విద్యా శాఖ పరిధిలోని నిర్మాణాలు

### గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు

### ప్రతి విద్యా సంస్థలో క్రీడలకు ప్రాధాన్యం

### విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహారీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం మిగతా 2లో..

# తీరనున్న యూరియా కష్టాలు

## ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని మిగతా 2లో..

# సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

## నూతన జడ్జిలతో ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు మిగతా 2లో..



# చెప్పేది 7 వేల కోట్లు కట్టేది 2,300 కోట్లు

## అప్పులపై వడ్డీపై తప్పుడు లెక్కలు

### కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కేటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున మిగతా 2లో..

# స్వతంత్ర ఎమ్మెల్యేగా అసెంబ్లీకి

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** బిజెపికి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవు తానని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. తాను మిగతా 2లో..



# ఉత్తరాఖండ్‌లో మళ్ళీ క్లౌడ్ బరస్ట్

## కుండపోత వర్షాలు

### గ్రామాలు అతలాకుతలం



02

# రూ. 374 కోట్లతో రోడ్ల పునరుద్ధరణ

## తాత్కాలిక మరమ్మత్తులకు రూ.22.71 కోట్లు

## శాశ్వత మరమ్మత్తుల రూ.352 కోట్లు

### పంచాయితీ అధికారులతో మంత్రి సీతక్క



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు మిగతా 2లో..



# ట్రాఫిక్ జామ్... ఎక్కడి వాహనాలు అక్కడే

## పోలీసుల చొరవతో మెల్లగా కదిలిన వాహనాలు

### కిలోమీటర్ల మేర నిలిచిన వేలాది వాహనాలు

**కామారెడ్డి, అక్షిత ప్రతినిధి :** భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని 44వ నంబరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ శుక్రవారం కూడా కొనసాగింది. పోలీసులు రంగంలోకి దిగి వాహనాలు మెల్లగా కదిలేలా చర్యలు చేపట్టారు. రోడ్డు కోతకు గురికావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలు నెమ్మదిగా కదిలాయి. సుమారు గంటకు పైగా ఈ పరిస్థితి నెలకొంది. సదాశివ నగర్ మండలం నుంచి భిక్కనూర్ టోల్‌గేట్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు



(మొదటిపేజీ తరువాయి)
కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బిఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలీజీయం తీసుకున్న నిర్ణయంపై ఆసభ్యుల్లో ఒకరైన జస్టిస్ బివి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతుల్కైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీ–తో కొలీజియం ఆగస్ట్ 25న జస్టిస్ అరాధేతో పాటు జస్టిస్ పంచోలిని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టుకు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్ట్ 27న ప్రకటించారు. జస్టిస్ పంచోలీ 1968, మే 28న అహ్మదాబాద్‌లో జన్మించారు. 2016 జూన్‌లో గుజరాత్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 జూలైలో ఆయన పాట్నా హైకోర్టుకు బదిలీ కాగా 2025 జులై 21న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అరాధే 1964లో జన్మించారు. 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2016లో జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో మే నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల పాటు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ అరాధే కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 అక్టోబర్ వరకు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జులైలో తెలంగాణ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు అనంతరం 2025 జనవరి 21న బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలి 19వ స్థానంలో ఉన్నారు.

## ఉత్తరాఖండ్‌లో మళ్ళీ క్లౌడ్ బరస్ట్

### కుండపోత వర్షాలు

### గ్రామాలు అతలాకుతలం



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలతో వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కురుస్తున్న కుండపోత వర్షం పలు గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. ఈ విపత్తులో పలువురు ప్రాణాలు కోల్పోగా పలుచోట్ల ఇళ్లు కూలడంతో పదుల సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద చిక్కుకున్నారు. మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోగా.. పశువుల కొట్టం కూలడంతో దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్‌లోని అలకనంద, మందాకిని నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో 180కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. కేదార్‌నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన కొట్టుకుపోవడంతో ఆ గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల దృష్ట్యా, రుద్రప్రయాగ్, బాగేశ్వర్, చమోలి, హరిద్వార్ మొదలైన జిల్లాలోని విద్యాలయాలను మూసివేశారు. ఉత్తరాఖండ్‌లో భారీ వరదలు సృష్టిస్తున్న కల్లోలంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. రుద్రప్రయాగ్‌లోని బాసుకేదర్ తహసీల్, చమోలి జిల్లాలోని దేవల్ ప్రాంతంలో మేఘ విస్ఫోటం కారణంగా అనేక కుటుంబాలు వరదల్లో చిక్కుకు పోయాయన్నారు. నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయన్నారు. వరద ప్రవాహం ప్రమాదస్థాయికి చేరువలో ఉండటంతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. వరద ప్రవాహ ధాటికి ప్రజలు, అడవుల్లోని మూగజీవాలు సైతం భారీస్థాయిలో మృతి చెందుతున్నట్లు అటవీ అధికారులు పేర్కొన్నారు. వరదల్లో గల్లంతైన వారి గురించి కచ్చితమైన సమాచారం లేకపోయినా చాలామంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు తెలిపారు. ఆకస్మిక వరదలతో తప్పించుకొనే మార్గం లేకపోయిందని వివరించారు. ఇటీ–వల ఉత్తరాఖండ్‌లోని రాంనగర్ పెద్ద కాలువలో వరద నీటి ధాటికి చిరుత పులి కొట్టుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్రామాలలోని జంతువులు, పశువులు సైతం భారీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నాయి.

## స్వతంత్ర ఎమ్మెల్యేగా అసెంబ్లీకి



(మొదటిపేజీ తరువాయి)
ప్రస్తుతం ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా తనకు ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ ఉందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఏం మాట్లాడాలన్నా పార్టీ అగ్రనాయకత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయం వరకు సభలో మాట్లాడే అవకాశాన్ని పార్టీ ఇచ్చేది కాదని పేర్కొన్నారు. కానీ సభలో తనకు మాట్లాడే అవకాశం ఇస్తే వివిధ అంశాలు లేవనెత్తుతానన్నారు. తనలాగే బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. దీనికి తాజా ఉదాహరణ చేవెళ్ల ఎంపీ వ్యవహారమేనని తెలిపారు. వారిలాగే చాలా మంది పదవులు పోతాయని పార్టీలో జరుగుతున్న ఇబ్బందులపై నోరు విప్పడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. వాటిని కొంతమంది సర్వనాశనం చేశారంటూ బీజేపీలోని పలువురు నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇప్పటివరకూ ఢిల్లీలోని బీజేపీ నేతల నుంచి తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఒకవేళ వస్తే ఇక్కడ నెలకున్న ఇబ్బందులను వారికి వివరించిన తర్వాతే మళ్లీ ఆ పార్టీలోకి వెళ్తానని స్పష్టం చేశారు. లేకుంటే చచ్చినా.. మళ్లీ ఆ పార్టీలోకి వెళ్లనని ఆయన కరాకండిగా చెప్పారు. ఇక పార్టీలోని పలువురు ఎంపీలు తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక్క ఎమ్మెల్యేను సైతం గెలిపించలేకపోయారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, బీసీ బిల్లులపై అసెంబ్లీ సమావేశాలు అనేది కేవలం ప్రజల నుంచి దృష్టి మరల్చడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తీసేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని దమ్ముంటే సీబీఐకి అప్పచాలంటూ రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్ విసిరారు.

# మెరుగైన బోధన సాగాలి

(మొదటిపేజీ తరువాయి)
సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికి గానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో





మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టుబడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# తీరనున్న యూరియా కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)
తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ



వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతో మంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయాలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# ఆ నష్టం కేంద్రమే భరించాలి

(మొదటిపేజీ తరువాయి)
హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024–25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన



తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ–కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్రతిపాదనలో పేర్కొన్నాయి. సమావేశం అనంతరం ఎనిమిది రాష్ట్రాల ఆర్థికమంత్రులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కాపాడాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు నష్టం కలిగితే.. ప్రజలు, అభివృద్ధి పనులు ప్రభావితమవుతాయని, రాష్ట్ర స్వయం ప్రతిపత్తి కూడా దెబ్బతింటుందని అన్నారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత జిఎస్‌టి ఆదాయంలో 15–20శాతం నష్టపోతున్నట్లు అంచనా వేశామని కర్నాటక ఆర్థికమంత్రి కృష్ణబైరె గౌడ తెలిపారు. 20శాతం ఆదాయ నష్టం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా అస్థిర పరుస్తుందని అన్నారు. ఆదాయం స్థిరీకరించే వరకు రాష్ట్రాలకు ఐదేళ్ల పరిహారం చెల్లించాలని సూచించారు. జిఎస్‌టి అమల్లోకి వచ్చినపుడు ఆదాయ తటస్థ రేటు 14.4శాతం ఉందని, తర్వాత పన్ను రేటు నిర్మాణ సవరణ తర్వాత నికర పన్ను రేటు 11 శాతానికి తగ్గింది. జిఎస్‌టి రేట్లను తగ్గించడం, స్లాబ్‌లను సవరించడం అనే కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనతో నికర పన్ను రేటు 10శాతానికి పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# ట్రాఫిక్ జామ్... ఎక్కడి వాహనాలు అక్కడే

(మొదటిపేజీ తరువాయి)
టెక్రియాల్, సారంపల్లి వద్ద బ్రిడ్జి కోతకు గురైంది. మరోచోట రోడ్డు కొట్టుకుపోయింది. ఈ నేపథ్యంలోనే బుధవారం నుంచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గురువారం రాత్రి కూడా వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోవడంతో పరిస్థితిని ఎస్పీ రాజేశ్ చంద్ర పర్యవేక్షించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. త్వరగా రహదారులకు మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలావుంటే కామారెడ్డి జిల్లాను భారీ వర్షం కకావికలం చేసింది. దీనినుంచే ఇప్పట్లో తేరుకునేలా లేదు. కామారెడ్డి పట్టణంతో పాటు రాజంపేట, భిక్కనూరు, దోమకొండ మండలాల్లో జనజీవనం స్తంభించింది. రాజంపేట మండలంలోని అర్గొండ గ్రామంలో 24 గంటల్లో అత్యధికంగా 44 సెం.మీ. వర్షపాతం నమోద్కైంది. మరికొన్ని మండలాల్లో 20 సెం.మీ. మేర వర్షం కురిసింది. కామారెడ్డి పట్టణంలోని పెద్దచెరువు అలుగు ఉద్ధృతంగా ప్రవహించడంతో హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలోని పైవంతెన మీది నుంచి నీరు ప్రవహించింది. సిరిసిల్ల మార్గంతో పాటు నిజాంసాగర్ మార్గంలోనూ రోడ్లు ధ్వంసమవడంతో పట్టణానికి మూడు వైపులా రాకపోకలకు ఆటంకం కలిగింది. పెద్దచెరువు అలుగుతో కిందనున్న జీఆర్ కాలనీలో ఇళ్లలోకి నీళ్లు చేరాయి. పదుల సంఖ్యలో కార్లు, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. భిక్కనూరు– తలమడ్ల స్టేషన్ల మధ్యలో రామేశ్వరపల్లి గ్రామశివారులో వరద ఉధృతికి రైల్వేకట్ట తెగింది. రైల్వేట్రాక్ కింద కంకర, మట్టి కొట్టుకుపోయాయి. దీంతో నిజామాబాద్–హైదరాబాద్ మార్గంలో రైళ్లు నిలిచాయి. జాతీయ రహదారి 44పై భిక్కనూరు టోల్‌గేట్ వద్ద ఎడ్లకట్ట వాగు ప్రవాహం చేరడంతో పాక్షికంగా రోడ్డు దెబ్బతింది. భిక్కనూరు వద్ద రహదారిపై 20 కి.మీ.కు పైగా వాహనాలు గంటల తరబడి నిలిచాయి. అధికారులు వారికి ఆహారంతో పాటు తాగునీరు సమకూర్చారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి వద్ద నిజామాబాద్ వెళ్లే మార్గంలో గురువారం జాతీయ రహదారి కుంగిపోయింది. టేక్రియాల్ వద్ద పెద్దచెరువు ప్రవాహంతో ఒకవైపు మొత్తం జాతీయ రహదారి కుంగింది. జిల్లావ్యాప్తంగా 130 రోడ్లు ధ్వంసమయ్యాయి. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హొన్నాజీపేట, వాడి గ్రామాల్లో చెరువు కట్టలు తెగడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం గ్రామ ప్రజలను వరద నీరు చుట్టు ముట్టింది. రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి ఒడ్డున ఉన్న ఆశ్రమంలోకి నీరు చేరడంతో సాధువుల్ని, పశువుల్ని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు.

## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం



(మొదటిపేజీ తరువాయి)
నిదర్శనంగా కనిపిస్తోంది. ఆర్థిక సహకారం, ఆరోగ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాల ప్రధానులు ఈ పర్యటనలో భాగంగా ప్రధానంగా దృష్టిసారించారు. చంద్రయాన్–5 మిషన్ చంద్రుడి ఉపరితలం, పర్యావరణంపై శాస్త్రీయ అవగాహనను పెంచుతుందని భావిస్తున్నారు. జపాన్ తో కలిసి పనిచేయడం ద్వారా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకునే వీలు కలగనుంది. ఇదిలా ఉంటే.. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్–5 మిషన్‌కు కొన్నినెలల క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. 2023లో ప్రయోగించిన చంద్రయాన్–3లో భాగంగా 25 కిలోల ప్రజ్ఞాన్ రోవర్‌ను జాబిల్లిపై దించామని ఆ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్–5లో మాత్రం 250 కిలోల రోవర్‌ను చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ చేస్తామన్నారు. జపాన్‌తో కలిసి ఈ ప్రాజెక్టును చేపడతామని వెల్లడించారు. ఇప్పుడు దీనిపై మోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇక, జాబిల్లి నుంచి నమూనాలను భూమికి రప్పించేందుకు ఉద్దేశించిన చంద్రయాన్–4 మిషన్‌ను 2027లో ప్రయోగించనున్నారు.

## రూ. 374 కోట్లతో రోడ్ల పునరుద్ధరణ

(మొదటిపేజీ తరువాయి)
రూ.374.71 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## చెప్పేది 7 వేల కోట్లు కట్టేది 2,300 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)



ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రూ. 3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ. 1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు.

# 2న తుది జాబితా





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా రూపొందించి ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నీ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో గ్రామపంచాయతీ వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 28 న సంబంధిత ఎంపీడీవోల ద్వారా మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని, ఈ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలపై రాజకీయ పార్టీలు అభ్యంతరాలను ఈ నెల 28 నుండి 30 వరకు సమర్పించవచ్చని, వచ్చిన అభ్యంతరాలను ఈనెల 31న పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని, తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 2న ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30న( శనివారం ) ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

నల్గొండ జిల్లాలో 869 గ్రామ పంచాయతీలు ఉండగా, 7494 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 10 లక్షల 73,506 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 600 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైతే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అధికారం ఉంటుందని వివరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఉప ఎన్నికల అధికారి నారాయణ అమిత్ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రక్రియను వివరించారు.

ఈ సమావేశానికి బి ఆర్ఎస్ నుండి కంచర్ల భూపాల్ రెడ్డి ,మల్లికార్జున్, పంకజ్ యాదవ్, పిచ్చయ్య, బిజెపి నుండి లింగస్వామి, బిఎస్పీ నుండి యాదగిరి, టిడిపి తరఫున రఫీక్, సిపిఐఎం తరఫున హాజరైన నర్సిరెడ్డిలు పలు సూచనలు చేశారు. ముసాయిదా ఓటరు జాబితా కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందుగానే అందించాలని, డబుల్ ఓటర్లను తొలగించాలని, ఏ వార్డులోని ఓటర్లు అదే వార్డులో ఉండేలా చూడాలని, ఒక ఇల్లు ఒకే వార్డులో వచ్చేలా చూడాలని, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారిగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, అభ్యంతరాల సమర్పణకు తేదీ పొడిగించాలని, దీర్ఘకాలంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులను మార్చాలని కోరారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి సైదిరెడ్డి ,ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఎస్కే అన్సారి, అద్దంకి రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పిత వర్ణంలో శ్రీ సిద్ది గణపతి అలంకరణ...

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**



పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారంలో శ్రీ సిద్ధి గణపతి వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడవరోజు చిలకపచ్చ వర్ణం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు జగదీష్ స్వామి,అజయ్ శర్మ,సంతోష్ పంతులు ప్రత్యేక అలంకరణలతో స్వామివారికి పంచామృత అభిషేకం,మహాలక్ష్మి హెూమం, మహా నైవేద్యం,మంగళహారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎన్.లావణ్య మాట్లాడుతూ...వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 3వ రోజు గణేష్ గడ్డ దేవాలయంలో ప్రత్యేక అలంకరణ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేస్తుండడంతో అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఈశ్వర్,సోమేశ్వర్,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన జుమ్మి లాల్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తిరుమలగిరి మండల మర్రికుంట తండా గ్రామపంచాయతీలో అంగన్వాడి సూపర్వైజర్ విమల కిషన్ వారి అత్తమ్మ ధ్వలీ, సీనియర్ ట్రాక్టర్ డ్రైవర్ అధ్యక్షుడు వారి నాన్న బుచ్చ నాయక్ కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ మరణించారు. బండ్లపల్లి గ్రామం లో అనారోగ్యంతో ఒకరు మరణించారు. వారికి తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మి లాల్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరణించిన వారి కుటుంబాలకు ఓదార్చారు. వారి వెంట మర్రి కుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, బండ్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ధరావతు టీకం, పిఏసిఎస్ డైరెక్టర్ బానోతు కృష్ణ నాయక్, సంత్ సేవలల్ మహారాజ్ మండల కమిటీ అధ్యక్షులు బానోతు రాములు నాయక్, కోక్యా నాయక్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు సుధాకర్, యాకూబ్ నాయక్, కిషన్ నాయక్, రాకేష్, దుపటి మల్లయ్య, వాల్యా, గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రెస్ క్లబ్‌కు ఆమోదం



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ఆమోదం లభించింది. సింగరేణి ఏరియా జిఎం సాలెం రాజుకు శుక్రవారం పాత్రికేయులు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ శంకుమార్, జిల్లా అధ్యక్షుడు శంకు వార్ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి మహంకాళి కనకారావు ఆధ్వర్యంలో జిఎంను కలిశారు. పాత్రికేయుల అభ్యర్థనపై సాలెం రాజు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బి. భూక్య ప్రేమ్‌కుమార్, టి. వినోద్ బాబు, డి. వికాస్, పి. ఉపేందర్ నాయుడు, బానోత్ రాము నాయక్, వి. నాగయ్య, టి. రాందాస్, ఆర్. నాగేశ్వరరావు, వెన్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు పనిచేస్తా,,

**ఏమ్మెల్యే బాలు నాయక్..**



**డిండి/ అక్షిత ప్రతినిధి :**

ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు పనిచేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు శుక్రవారం డిండి మండల కేంద్రంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలలో ఏమ్మెల్యే బాలు నాయక్ అధికారులతో కలసి గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టామని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి పనిచేస్తామని ఆయన అన్నారు.

పేద ప్రజలకు అండగా,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం దర్గా వీధిలో నూతనంగా 13లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 4 చోట్ల గణేష్ నిమజ్జనం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 4 గణేష్ నిమజ్జనం కేంద్రాలను నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ. సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు శుక్రవారం పరిశీలించి ఆదేశాలిచ్చారు. డివిజన్ లోని దామరచర్ల మండలం వాడపల్లి కృష్ణానది, వేములపల్లి మండలం వేములపల్లి గ్రామం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ, అనుముల మండలం సాగర్ ఎడమ కాల్వ 14 మైలు, పెద్దవూర మండలం దయ్యాల గండి నాగార్జునసాగర్ లో ఏర్పాటు చేసిన అన్ని గణేష్ నిమజ్జన కేంద్రాలను సందర్శించి నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్యం, తాగునీరు, లైటింగ్, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లను సబ్–కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జనసమూహ నిర్వహణ కోసం పోలీసు సిబ్బందిని, అత్యవసర అవసరాల కోసం వైద్య బృందాలను, నిరంతర విద్యుత్ సరఫరాను, తగినంత పారిశుద్ధ్య చర్యలను సక్రమంగా అమలు చేయాలని సబ్–కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనాలను శాంతియుతంగా, ప్రజలకు అసౌకర్యం లేకుండా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలిపారు. సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్, వైద్య, విద్యుత్, ఆర్ అండ్ బి శాఖ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## పుట్టినరోజు సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**దుబ్బాక అక్షిత ప్రతినిధి :**



పుట్టిన రోజు వేడుకలు అనగానే ఎంతో అంగు ఆర్భాటాలు, మందు విందులు డీజే సప్పుడులతో హంగామా సృష్టించే నేటి రోజులలో కూడా పుట్టిన రోజు వేడుకలు అంటే ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సాదాసీదాగా ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ వినూత్న ఆలోచనలతో మానవత్వాన్ని చాటుకుంటున్నారు ఎక్సైజ్ ఎస్ఐ సలీం కుటుంబం. శుక్రవారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామానికి చెందిన కీర్తి స్వామి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబంతో కొడకండ్ల గ్రామానికి చెందిన ఎక్సైజ్ ఎస్ఐ సలీం కొడుకు అర్సాలన్ పుట్టిన రోజు వేడుకలు జరుపున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలు అనగానే ఈ రోజులలో ఎంతో రూపాయలు ఖర్చు పెడుతూ ఎంతో గొప్పగా వేడుకలు నిర్వహిస్తుంటారు. అలాంటి వేడుకల ద్వారా సమాజంలో తమ స్థాయిని తెలియజేసుకేనే వారు కూడా ఉన్నారు. అలా కాకుండా డబ్బులు వృధా చేసే బదులు నిరుపేదలకు ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తే ఆ కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచినట్లు ఉంటుందని ఆలోచనతో ఎల్కల్ గ్రామానికి చెందిన స్వామి గతంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబం రోడ్డున పడింది. అలాంటి కుటుంబానికి అండగా నిలవాలని ఒక నెలకు సరిపోయే నిత్యవసర వస్తువులు, ఐదువేల రూపాయలు నగదుని తన కొడుకు చేతుల మీదుగా ఆ కుటుంబానీకి అందజేసి తన కొడుకు యొక్క పుట్టినరోజు జరపడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం చాలా దురదృష్టకరమని అయినా సరే కుటుంబాన్ని నడిపించడం స్త్రీలకు కత్తి మీద సామే అయినప్పటికీ స్త్రీలు మొక్కువోని ధైర్యంతో కుటుంబాన్ని నెట్టుకు రావడం, అప్పుల బాధ భరించడం, పిల్లలను చదివించుకోవడం చాలా గొప్ప విషయమని స్త్రీలు నిజంగా చాలా ధైర్యవంతులని పిల్లలను సాధ్యమైనంత వరకు బాగా చదివిపిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి కష్టాలు రావాని ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ సలీం అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పులిరాజు,నర్సింలు గౌడ్,రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని పరిశీలించిన చైర్మన్ డాక్టర్ ఎం కోదండ రెడ్డి

**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల ఉద్యానవన పరిశోధన కేంద్రంలో నాణ్యత కలిగినటువంటి పండ్ల మొక్కలను ఉత్పత్తి చేసి రైతులకు అందజేయాలని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఎం కోదండ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిశోధకులు ఉత్పత్తి చేసినటువంటి బత్తాయి, నిమ్మ మొక్కల నర్సరీలను పరిశీలించి పరిశోధన కేంద్రంలో తదితర అంశాలపై సీనియర్ పరిశోధకులు డాక్టర్ రాజా గౌడ్ తో ఆయిల్ ఫామ్, తాళ్ల ఫామ్ సంస్థలో పనిచేసినటు వంటి కూలీల జీతభత్యాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ ప్రతి సంవత్సరం పరిశోధన కేంద్రంలో 30 వేలకు పైగా బతాయి నాటులు ఉత్పత్తి చేసి నాణ్యతతో కూడినటు వంటి బత్తాయి, నిమ్మ పండ్ల మొక్కలను రైతులకు అంద జేస్తున్నామని తెలిపారు. సంస్థ అభివృద్ధి కోసం మంజూరైన టువంటి నిధులు అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు. రానున్న రోజుల్లో కొండమల్లేపల్లి ఉద్యానవన కేంద్రంలో వివిధ రకాల పండ్ల మొక్కలు మామిడి, సపోటా, సీతాఫలం, జామ, జామున్,తాళ్ల వంటి పంటల తల్లి దండలు మరియు నర్సరీలను అభివృద్ధి చేసి అన్ని రకాల పండ్ల మొక్కలను రైతులకు అందజేస్తామని తెలిపారు. వీరి వెంట జిల్లా డిహెచ్ఎస్ఓ సుభాషిని, కొండమల్లేపల్లి ఉద్యానవన సీనియర్ సైంటిస్టు డాక్టర్ రాజాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, రైతు సత్యనారాయణ రెడ్డి, రైతులు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా కోఆర్డినేటర్‌ను సన్మానించిన నరేష్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో.యువజన కాంగ్రెస్ మండల సోషల్ మీడియా. కోఆర్డినేటర్ గా. నియామకమైన కొంపెల్లి సాయి నీ సన్మానించిన. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తల తో పాటు ప్రజలకు అందేలా సోషల్ మీడియా కోఆర్డినేటర్లు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు తిరుమలగిరి తో పాటు నియోజకవర్గంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారం తో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అన్ని గ్రామాలలో సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ కమిటీ అధ్యక్షులు బానోతు రాములు నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకులు కంబాల రాకేష్ ,రాములు, రాకేష్ ,రషీద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండవీటి గురునాద్ రెడ్డి 11 వర్ధంతి వేడుకలు

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**



కొండవీటి గురునాధ రెడ్డి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చేసిన పోరాటాలుమరువ లేని అని పలువురు పేర్కొన్నారు శుక్రవారం పలివెల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ప్రముఖ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొండవీటి గుర్నాథ్ రెడ్డి 11వ వర్ధంతి వేడుకలను ఆయన స్వగ్రామైన పలివెల లలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమం గుర్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు కొండవీటి రవీందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, కొండా స్వరాజ్యం ,గోసుకొండ ఎట్టయ్య, గుత్తి మారయ్య,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు బ్రిడ్జి మర్చిపోయారుగత పది సంవత్సరాలుగా ఇదే తంతుఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే బ్రిడ్జి ఏర్పాటుచేయాలని వివిధ గ్రామలప్రజల కోరిక తీర్చాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ**



**అక్షిత న్యూస్ మునగాల**

మునగాలమండలపరిధిలోని కలకోవ గ్రామానికి మరియు నడిగూడెం మండల కేంద్రానికి రోడ్డు నిర్మించి గత పది సంవత్సరాలు అయిన బ్రిడ్జి నిర్మించకపోవడం శోషనీయంకలకోవ

విజయరాఘవపురం జగన్నాథపురంగ్రామాలు కలుపుకొనినడిగూడెం మండల కేంద్రం నుండి ఖమ్మం వెళ్లడానికి ప్రధానమార్గం అయినదికానీ వర్షాకాలం వస్తే బ్రిడ్జి లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారునడిగూడెం నుండి కలకోవ వెళ్లడానికి వ్యవసాయ రైతులు కూలీలు సాగు చేయడానికి అనేక ఇబ్బందులు అవస్థలకు గురవుతున్నారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ వివిధ గ్రామాల ప్రజల పక్షాన ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# సంపాదకీయం...

# అన్నదాతల అగచాట్లు

## జలార్పణం

ఆరు గాలం పంట నీటి పాలైంది. వరదలు, వర్షాలతో పంటంతా నీటి మునిగింది. వరదలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేసాయి. ఓ వైపు యూరియా కొరత మరో వైపు వర్షాలు, వరదలు రైతులను నిండా ముంచాయి. పెట్టిన పెట్టుబడి అంతా నీటి పాలైంది. ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో ? తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో? అర్థం చేసు కోవచ్చు.



ఆరు గాలం పంట నీటి పాలైంది. వరదలు, వర్షాలతో పంటంతా నీటి మునిగింది. వరదలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేసాయి. ఓ వైపు యూరియా కొరత మరో వైపు వర్షాలు, వరదలు రైతులను నిండా ముంచాయి. పెట్టిన పెట్టుబడి అంతా నీటి పాలైంది. ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో ? తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో? అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువుల కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికి...కేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరి నాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సి ఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి స్వయంగా వెల్లడించారు.

ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకు పెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లలో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80 వేల కోట్ల సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉ ండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నెడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేంద ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమి లేదు. రైతు సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగు చట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి. అందరికి కడుపు నింపే రైతు కంట కన్నీరు తుడిచేందుకు పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

---

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరోల్ గ్రామ పంచాయతీ మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ నెల 28 న ప్రదర్శించామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు. అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఎలక్టోరోల్ పై తిరిగి కూర్పుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోగా సంబంధిత ఎంపిడివో కు సమర్పించాలన్నారు. ఇట్టి అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి సెప్టెంబర్ 2 న వార్డుల వారిగా గ్రామ పంచాయతీ తుది ఫోటో ఎలక్టోరల్ రోల్స్ పబ్లికేషన్ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు గాను 5 వేల 214 వార్డులు ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. 8 లక్షల 2 వేల 690 ఓటర్లకు 5 వేల 214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ నెల 30 న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు పసుమర్తి శ్రీనివాస్ బహుజన సమాజ్ పార్టీ నుండి మిట్టపల్లి కిషోర్ బిజెపి నుండి జి విద్యాసాగర్ రావు వై రాఘవ రావు సిపిఐ(ఎం) నుండి బండి రావెలు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఏ గోపాల్ రావు ఎస్. రాజయ్య భారత రాష్ట్ర సమితి నుండి బి తిరుమల రావు బెల్లం వేణుగోపాల్ బంక మల్లయ్య తెలుగుదేశం పార్టీ నుండి కొండబాల కరుణాకర్ ఎం లహరి సీపీఐ నుండి ఎం శ్రీనివాసరావు ఎస్ నరసింహారావు సిపిఐ(ఎంఎల్) ప్రతినిధి ఝాన్సీ లక్ష్మి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 29, అక్షిత న్యూస్:**

ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరపుకుంటున్నారని, వారి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు. శుక్రవారం పట్టణ పోలీస్ కార్యాలయంలో పలుమార్లు మద్యం సేవించి పోలీసు తనిఖీల్లో పట్టుబడిన 32 మందికి ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..... సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు, ఉత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందని, వాటిని ప్రతిఒక్కరూ గౌరవించుకోవాలన్నారు. ఇతర మతాల పట్ల సహనం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

---

# పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు

**పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం- 2024 మరియు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను ఉత్తమ సేవ పతకం పొందిన వారిలో ఎం. అబ్దుల్ రహీమాన్ ( పి.సత్యనారాయణ (ఎస్సై ఐటీ కోర్) వున్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మరో నలుగురు పోలీసు అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకాలులి దక్కాయి. సేవాపతకం పొందిన వారిలో బి.వెంకటరమణారావు (ఏఎస్సై) జె.వెంకటేశ్వర్లు (ఏఎస్సై)ఎన్.వెంకట రెడ్డి (ఏఎస్సై)మహోన్నత సేవ పతకం సాధించిన సయ్యద్ హుస్సేన్ (హెడ్ కానిస్టేబుల్)వున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేసి అభినందించారు.

# చిన్నారి ప్రాణం బలిగొన్న పాముకాటు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**

సత్తుపల్లి మండలం చిన్న పాకాలగూడెం గ్రామానికి చెందిన గౌర గోపి, మౌనిక దంపతుల చిన్న కుమార్తె లోహిత (5) కట్ల పాము కాటు కారణంగా చనిపోయిన దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. గోపి, మౌనిక దంపతులు తమ పిల్లలతో కలిసి ఇంట్లో కింద నేలపై నిద్రిస్తుండగా ఇంట్లోకి ప్రవేశించిన కట్ల పాము తల్లి మౌనిక, ఆమె పక్కన నిద్రిస్తున్న లోహితను కాటు వేయడంతో చిన్నారి మృతిచెందింది. తల్లి మౌనిక పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ పాకలగూడెం లో వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా హరికృష్ణారెడ్డి, అద్దంకి అనిల్, చాంద్ పాషా, దుగ్గిరాల రవి, షేక్ ఖాసీం తదితరులు హాజరై సంతాపం వ్యక్తం చేశారు.

---

# బంగారం చోరీ కేసులో నిందితుల అరెస్టు





**సూర్యాపేట టౌన్, ఆగస్టు 29, అక్షిత న్యూస్:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో సాయి సంతోషి జ్యూవెలరీ దుకాణంలో గత నెల 21 ఆదివారం రాత్రి అంతరాష్ట్ర ముఠా బంగారం చోరీ చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు ఎస్పీ నరసింహ విలేకరుల సమావేశం ఏర్పాటు వివరాలను వెల్లడించారు. ఈ చోరీ కేసులో మొత్తం ఏడుగురు నిందితులు పాల్గొన్నారని, జులై 27 న ఖమ్మం జిల్లా కేంద్రంలో నివసిస్తున్న ఎ- 7 యశోద అనే మహిళను అరెస్టు చేసి, ఆమె వద్ద నుంచి 14 తులాల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, యశోద ఇచ్చిన సమాచారం ప్రకారం దర్యాప్తు చేపట్టి మిగిలిన ఆరుగురు అంతరాష్ట్ర దొంగలైన ఎ-1 ప్రకాష్ అనిల్ కుమార్, ఎ-2 కడాక్ సింగ్ అలియాస్ కడాక్ ఆహులిహలియ, ఎ-3 పురన్ ప్రసాద్ జోషి, ఎ-4 మాలిక్ మొల్ల, ఎ-5 జషిముద్దీన్, ఎ-6 భట్ట అమర్ లను పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ లు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి వారి నుంచి సుమారు రూ. 25 లక్షలు విలువైన 250 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 4,84,500 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ కేసు చేధించిన పోలీసు అధికారులు, సిబ్బందికి రివార్డ్ తో అభినందించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సిసిఎస్ హరికృష్ణ, పెనపహాడ్ ఎస్ఐ గోపికృష్ణ, పట్టణ ఎస్ఐ శివ తేజ, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, శ్రీరాములు, కృష్ణ, శ్రీనివాస్, పాలకీడు సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, టెక్నికల్ టీం సుధాకర్, సుమర్, సైబర్ సెక్యూరిటీ టీం సైదులు, మహేష్, పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

---

# డిప్యూటీ పోస్ట్ మాస్టర్ సునీల్‌కు అరుదైన గౌరవం



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 29, అక్షిత న్యూస్:**

తెలంగాణ సర్కిల్ విభాగంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల విభాగంలో అత్యధికంగా రాష్ట్రంలోనే మొదటి స్థానం సూర్యాపేట జిల్లా డిప్యూటీ పోస్ట్ మాస్టర్ బొజ్జ సునీల్ కుమార్ సేకరించడంతో, హైదరాబాదు డాగ్ భవన్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్ర చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ఉత్తమ ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ బహుమానంగా అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రథమ స్థానంలో బహుమతి పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్ గోల్..



## చైనాను చిత్తు చేసిన టీమిండియా

**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న హాకీ ఆసియా కప్‌లో భారత జట్టు బోణీ కొట్టింది. ఆరంభ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాకు షాకిస్తూ పాయింట్ల ఖాతా తెరిచింది టీమిండియా. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగగా ప్రత్యర్థిని చిత్తుగా ఓడించింది. సారథి జోరుకు జుగురాజ్ సింగ్ గోల్ కూడా తోడవ్వడంతో 4-3తో మ్యాచ్‌ను ముగించిన టీమిండియా గ్రూప్ ఏ నుంచి అగ్రస్థానంలో నిలిచింది.

రాజ్‌గిర్ వేదికగా ప్రారంభమైన ఆసియా కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు అదిరే ఆటతో చైనాను మట్టికరిపించింది. గ్రూప్ దశలోని తొలి పోరులో ఆట మొదలైన కాసేపటికే ప్రత్యర్థి జట్టు తొలి గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయినా సరే ఒత్తిడికి లోనవ్వని భారత బృందం టాప్ గేర్‌లో ఆడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చైనా డిఫెన్స్‌ను ఛేదిస్తూ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు.

చైనా ఆటగాళ్లు సైతం మరో రెండు గోల్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. ఉత్కంఠ నెలకొన్న వేళ.. జుగ్‌రాజ్ సింగ్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపడంతో టీమిండియా ఆటగాళ్లు సంబురాలు చేసుకున్నారు. ఈ మెగా టోర్నీలో భారత జట్టు ఛాంపియన్‌గా నిలిస్తే ఈ ఏడాది జరుగబోయే ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్ కప్ బెర్తు కైవసం చేసుకుంటుంది.





# జూరిచ్ డైమండ్ లీగ్ ఫైనల్లో.. నీరజ్ చోప్రాకు రెండో స్థానం



**జూరిచ్:** ప్రపంచ ఛాంపియన్, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా జూరిచ్‌లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్లో రెండో స్థానంలో నిలిచాడు. 85.01 మీటర్ల జావెలిన్‌ను విసిరాడు. అయితే జర్మనీ త్రోయర్ జులియన్ వెబర్ ఆ టోర్నీలో టాప్ ప్లేస్ కొట్టేశాడు. అతను తన జావెలిన్‌ను 91.51 మీటర్ల దూరం విసిరాడు. రెండో ప్రయత్నంలోనే అతను ఆ మార్క్ దాటేశాడు. తొలి రెండు ప్రయత్నాల్లోనూ వెబర్ 91 ప్లస్ మీటర్ల దూరానికి జావెలిన్‌ను విసిరాడు.

జూరిచ్‌లో నీరజ్ పర్ఫార్మెన్స్ సరిగా సాగలేదు. ఆరంభంలో రెండు సార్లు 80 మీటర్ల దూరం వరకే తన త్రో వేశాడు. ఆ తర్వాత మూడు సార్లు ఫౌల్స్ తో నిరాశకు గురి చేశాడు. అయితే చివరి ప్రయత్నంలో అతను 85 మీటర్ల దూరం విసిరి ఊపిరి పీల్చుకున్నాడు. వరుసగా 26 టోర్నీల్లో నీరజ్ చోప్రా తొలి రెండు స్థానాల్లో నిలవడం గమనార్హం.

2012 లండన్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం సాధించిన ట్రినిడాడ్ టొబాగో త్రోయర్ కేషార్న్ వాల్కాట్ 84.95 మీటర్లు విసిరి మూడవ స్థానంలో నిలిచాడు.

# క్వార్టర్ ఫైనల్లో భారత మిక్స్‌డ్ ద్వయం ఓటమి..

## గోల్డెన్ ఛాన్స్ మిస్..!

**పారిస్:** బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత మిక్స్‌డ్ ద్వయం తనీషా క్రాస్టో, ధ్రువ్ కపిల జోడీ అద్భుత అవకాశాన్ని చేజార్చుకుంది. పదహారో రౌండ్‌లో ఐదో సీడ్ జంటపై సంచలన జోడీ జోరుకు తెరపడింది. పదహారో రౌండ్‌లో ఐదో సీడ్ జంట టాంగ్ చున్ మన్, త్సె యింగ్ సుయెట్కు షాకిచ్చిన తనీషా, ధ్రువ్ జంట క్వార్టర్ ఫైనల్లో మాత్రం నిరాశపరిచింది. నాలుగో సీడ్ తంగ్‌జీ, ఇవీలను దీటుగా ఎదుర్కోలేకపోయింది.



విజయంతో ఆశలు రేపిన ఈ జోడీ క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. శుక్రవారం హెూరాహెూరీగా జరిగిన పోరులో నాలుగో సీడ్ జంట చెన్ తంగ్‌జీ, తో ఇవీ(మలేషియా) చేతిలో పరాజయం పాలైంది భారత ద్వయం. దాంతో, ఈ టోర్నీలో పతకం గెలిచిన మూడో భారత జంటగా రికార్డు నెలకొల్పే అవకాశాన్ని చేజార్చుకున్నారు తనీషా, ధ్రువ్.

పారిస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్ ఆరంభంలో అదరగొట్టిన భారత ద్వయం ఆ తర్వాత తడబడింది. 37 నిమిషాల్లోనే ముగిసిన పోరులో 17-21, 13-21తో భారత జోడీ మ్యాచ్ చేజార్చుకుంది. తద్వారా.. ఈ పోటీల్లో చరిత్ర సృష్టించే అవకాశం చేజారింది. వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో మనదేశం నుంచి అశ్వినీ పొన్నప్ప, జ్వాలా గుత్తా(2011), సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి(2022)లు మాత్రమే పతకం సాధించారు.




## బిజినెస్ Business

# రిలయన్స్ ఎంజీఎం..

## జియో ఐపీవోపై కీలక ప్రకటన చేసిన ముఖేశ్ అంబానీ..!



**ముంబై:** రిలయన్స్ ఇండస్ట్రీస్ 48వ వార్షిక సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రిలయన్స్ గ్రూప్ చీఫ్ ముఖేష్ అంబానీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జియో ఐపీవోపై కీలక ప్రకటన చేశారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని.. 2026 తొలి అర్ధభాగం వరకు ఐపీవో తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. భారతదేశ పురోగతి మార్గంలో కంపెనీ ముందుకు సాగుతోందన్నారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత్ ముందుకెళ్తుందన్న ఆయన.. దాన్ని ఎవరూ ఆపలేరన్నారు. భారతదేశం ఇప్పటికే ప్రపంచంలోని అగ్ర నాలుగు ఆర్థిక వ్యవస్థలలో చేరిందని.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశ జీడీపీ అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రపంచ మోడల్‌ను భారతదేశం కాపీ చేయాల్సిన అవసరం లేదన్నారు.

ఇండియా ఫస్ట్ మోడల్‌ను సృష్టించగల సామర్థ్యం తమకు ఉందన్నారు. డీప్ టెక్నాలజీని ఉపయోగించి, మా మోడల్ భారతదేశ భద్రతను బలోపేతం చేస్తుందని.. ఇది ప్రజల జీవితాలను మెరుగుపరచడంతోపాటు పర్యావరణాన్ని కాపాడుతుందన్నారు. రిలయన్స్ తన స్వర్ణ దశాబ్దం ముగింపు దిశగా పయనిస్తుండగా.. భారతీయ కలను సాకారం చేసుకోవడానికి తాకు అంకితభావంతో ఉన్నామని ముఖేష్ అంబానీ పేర్కొన్నారు. తమ ప్రతి వ్యాపారాన్ని, డీప్-టెక్ సామర్థ్యాలతో బలోపేతం చేసుకుంటున్నామన్నారు. 'వీ కేర్' తత్వశాస్త్రంతో ప్రజల శ్రేయస్సు, పర్యావరణ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తున్నామని అంబానీ అన్నారు. కొత్త తరం నాయకత్వాన్ని శక్తివంతం చేయడానికి కంపెనీ కృషి చేస్తోందని, దీనికి కట్టుబడి ఉన్నామని ముఖేశ్ అంబానీ పేర్కొన్నారు. జియో ఇప్పుడు డీప్-టెక్ కంపెనీగా మారిందన్నారు.

జియో చైర్మన్ ఆకాశ్ అంబానీ మాట్లాడుతూ భారత్ ప్రపంచంలోనే మొట్టమొదటి నేటివ్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి కంపెనీ పునాది వేస్తోందని అన్నారు. జియో నేడు 50 కోట్లకు పైగా కస్టమర్లకు సేవలందిస్తోందన్నారు. ప్రతి భారతీయుడి నమ్మకంతో ఈ విజయం సాధించామన్నారు. 5 నుంచి సేవల వరకు పూర్తిగా భారతదేశంలో అభివృద్ధి చేయబడిన సాంకేతికతతో కంపెనీ తన ముద్ర వేసిందన్నారు. జియో ఎయిర్‌ఫైబర్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్థిర వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తుందని.. ఇది ప్రతి నెలా 10 లక్షలకుపైగా గృహాలకు తన సేవలను అందిస్తోందని తెలిపారు. జియో కంపెనీ సాంకేతిక మౌలిక సదుపాయాలను భారతదేశంలో పూర్తిగా రూపొందించి అభివృద్ధి చేశామని, జియో దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తును రూపొందిస్తోందని ఆకాశ్ అంబానీ అన్నారు.

# ఆర్థిక వృద్ధిలో దూసుకెళ్తోన్న భారత్..

## తొలి త్రైమాసికంలో 7.8% జంప్




**న్యూఢిల్లీ:** మన భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ సత్తా చాటింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 7.8% ఆర్థిక వృద్ధిని సాధించింది. ఇది నిజంగా గొప్ప విషయం. గత సంవత్సరం ఇదే సమయంలో 6.5% ఉన్న వృద్ధి రేటుతో పోలిస్తే, ఈసారి అంచనాలను మించిపోయామని చెప్పవచ్చు. ఈ గణాంకాలను నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ ఆగస్టు 29న విడుదల చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో 6.5 శాతం వృద్ధి నమోదవడంతో పోలిస్తే ఇది ఎంతో మెరుగైన ఫలితంగా చెప్పొచ్చు.

### అంచనాలను మించి గ్రోత్

ఈ వృద్ధి రేటు అనలిస్ట్‌లు, రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా అంచనా వేసిన 6.5 శాతం కంటే ఎక్కువగా ఉంది. దీని ద్వారా ఇండియా ఆర్థిక వ్యవస్థలో పట్టు పెంచుకుందన్న విషయం స్పష్టమవుతుంది. సేవల రంగం, మానుఫాక్చరింగ్ రంగం బలంగా పనిచేయడం వృద్ధికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

### గణాంకాలు ఎలా ఉన్నాయంటే

రియల్ జీడీపీ అంటే ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత వచ్చే నిజమైన ఆర్థిక వృద్ధి. ఇది రూ. 47.89 లక్షల కోట్లకు పెరిగింది, గతేడాది ఇదే త్రైమాసికంలో రూ. 44.42 లక్షల కోట్లు ఉండేది. అదే సమయంలో నామమాత్రపు జీడీపీ (ద్రవ్యోల్బణంతో కలిపిన మొత్తం విలువ) రూ. 86.05 లక్షల కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయంలో రూ. 79.08 లక్షల కోట్లుగా ఉంది.

### బలంగా నిలిచిన వ్యవసాయం

వ్యవసాయ రంగం 3.7 శాతం వృద్ధిని సాధించింది. ఇది గతేడాది ఇదే కాలంలో 1.5 శాతం మాత్రమే ఉంది. గత వృద్ధితో పోలిస్తే ఇది చాలా గొప్ప అభివృద్ధి అని చెప్పవచ్చు. మంచి పంటల దిగుబడి, వర్షాల ప్రభావం, గ్రామీణ ఆదాయం పెరగడం వల్ల వ్యవసాయ వృద్ధి పెరిగినట్లు తెలుస్తోంది.

### స్థిరంగా మాన్యుఫాక్చరింగ్

మాన్యుఫాక్చరింగ్ రంగం కూడా బాగానే పనిచేసింది. 7.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం త్రైమాసికంలో 7.6 శాతం ఉండేది. ఈ మార్పు తక్కువైనా, స్టేబుల్ ప్రొడక్షన్‌కి ఇది సంకేతంగా చెప్పుకోవచ్చు.

### సేవల రంగం కీలక పాత్ర

సేవల రంగం ముఖ్యంగా ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి విభాగాలు ఈ త్రైమాసిక వృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పెరగడం, టెక్నాలజీ సేవలు విస్తరించడం వల్ల ఈ రంగం చురుగ్గా కొనసాగుతోంది.

### చైనా కంటే వేగంగా భారత్

ఇండియా ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. చైనా ఈ కాలంలో కేవలం 5.2 శాతం మాత్రమే వృద్ధి సాధించింది. ఇదే సమయంలో ఇండియా 7.8 శాతం వృద్ధితో ముందుంది.

# కారు లోన్లపై వడ్డీ రేట్ల తగ్గింపు!

**న్యూఢిల్లీ:** పండుగ సీజన్ ప్రారంభాన్ని పురస్కరించుకుని బ్యాంక్ ఆఫ్ బరోడా తన కార్ లోన్ వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా ఫ్లోటింగ్ కార్ లోన్ వడ్డీ రేట్లు ఇప్పుడు సంవత్సరానికి 8.40 శాతం నుంచి 8.15 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తాయి. సంవత్సరానికి 8.15 శాతం నుండి ప్రారంభమయ్యే కొత్త రేటు కొత్త కారు కొనుగోలు కోసం రుణాలపై వర్తిస్తుంది.

ముఖ్యంగా ఈ క్యాలెండర్‌లో జరిగిన మూడు ద్రవ్య విధాన సమావేశాల్లో ఆర్‌బిఐ రెపో రేటును 100 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఫిబ్రవరి, ఏప్రిల్ విధాన సమావేశాలలో రెపో రేటును ఒక్కొక్కటి 25 బేసిస్ పాయింట్లు, జూన్ సమావేశంలో 50 బేసిస్ పాయింట్లు తగ్గించారు. ఇది రేటు కోత చక్రాన్ని ప్రేరేపించింది. దీని తరువాత చాలా బ్యాంకులు తక్కువ వడ్డీ రేట్లకు



రుణాలను తగ్గించడం ప్రారంభించాయి. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాలసీ రెపో రేటులో 100 బేసిస్ పాయింట్లు తగ్గించిన తర్వాత బ్యాంక్ రేటు తగ్గింపు కంటే తాజా రేటు తగ్గింపు అదనం అని రుణదాతలు అంటున్నారు.

కార్ లోన్‌తో పాటు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా బరోడా తనఖా రుణం (ఆస్తిపై రుణం)పై వడ్డీ రేట్లను వార్షికంగా 9.85 శాతం నుండి వార్షికంగా 9.15 శాతానికి తగ్గించింది. ఈ ప్రకటనపై బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ ముదలియార్ మాట్లాడుతూ.. కొత్త వాహనాన్ని సొంతం చేసుకోవాలనే వారి ఆకాంక్షలను నెరవేర్చుకోవాలని చూస్తున్న అనేక కుటుంబాలతో పండుగ సీజన్ కొత్త ప్రారంభాలకు శుభ సమయం. కారు యాజమాన్యాన్ని మరింత అందుబాటులోకి, సరసమైనదిగా చేసే మా కారు రుణ రేట్లపై ప్రత్యేక ఆఫర్‌ను ప్రవేశపెట్టడానికి బ్యాంక్ ఆఫ్ బరోడా సంతోషంగా ఉందని అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

General
నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్

జనరల్

## మామిళ్లగూడెం శ్రీ చైతన్య స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



భారత హాకీ లెజెండ్ గా ప్రసిద్ధి చెందిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం 100 మీటర్ల రేసులు కబడ్డీ స్కిప్పింగ్ చెస్ క్యారమ్స్ వివిధ రకాల పోటీలు నిర్వహించారు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు పతకాలు మరియు సర్టిఫికేట్లు అందజేశారు. శ్రీ చైతన్యలో మేము విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తాము అని డైరెక్టర్ శ్రీవిద్య గారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్ ప్రిన్సిపల్ నీరజ అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు డీన్ ఉమా పిఈటీ కృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీలక్ష్మీనర్సింహాస్వామి కల్యాణ మహోత్సవం

**ఎంపీ రఘువీర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ అమిత్**





**మిర్యాలగూడ/దామరచర్ల, అక్షిత ప్రతినిధి :**

దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీలు కె.శంకర్ నాయక్, కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, ఎమ్మెల్యే తనయులు నూతన దంపతులు బత్తుల సాయి ప్రసన్న వెన్నెల స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో వేలాది మంది భక్తులు కళ్యాణ మహోత్సవం వీక్షించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి

**రైతు సంఘం మండల కార్యదర్శి నేతల రాజు**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**




మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నేతల రాజు డిమాండ్ చేశారు. నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి యూరియా కొరత పైన ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే మండలంలో సాగు చేస్తున్న సాగు విస్తీర్ణం అంచెనవేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో తీవ్రమైన ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సూదన బోయిన రమేష్ వ్యవసాయ మండల కార్యదర్శి నేరెళ్ల సైదయ్య, కానుగుల మహేష్, కోరె సత్తయ్య, కోరే అంజయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ దారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**: ఎమ్మార్పీఎస్**



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ లలో వికలాంగులకు 6 వేలు,వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు,నేత,గీత,బీడీ కార్మికులకు 4 వేలు, పూర్తి అంగవైకల్యం ఉన్నవారికి 15 వేల రూపాయలు పింఛన్ ఇస్తామని ఇచ్చిన హామీ ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 31 న కోదాడ లో జరగనున్న పింఛన్ దారుల సన్నాహక సమావేశం కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,చేయూత పెన్షన్ దారుల జిల్లా ఇన్చార్జి సురేష్ లు నడిగూడెం మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలం లోని రత్నవరం గ్రామం లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశం లో అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం పింఛన్ దారులకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని కోదాడ లో జరిగే పింఛన్ దారుల మహాసభలో వికలాంగులు,వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేయూత పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులు సైదులు, మోషే,వివిధ మండలాల అధ్యక్షులు, పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**



సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ పార్కులోని యాష్ ఇంటర్నేషనల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ,పిఎఫ్,బోనస్,చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డి లోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్మిక శాఖ కార్యాలయంలో సిఐటియు పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ యాష్ ఇంటర్నేషనల్ పరిశ్రమలో దాదాపు 550 మంది పని చేస్తున్నారని అన్నారు. వీరంతా గత నాలుగు ఐదు సంవత్సరాలుగా పరిశ్రమలో ఉత్పత్తిలో పనిచేస్తున్నా వీరికి కేవలం 10 వేల నుండి 15వేల వరకు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా కార్మికులకు ఎలాంటి ఇంక్రిమెంట్, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా యాజమాన్యం, కాంట్రాక్టర్లు కార్మికుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అనారోగ్యాలకు గురైనప్పుడు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని,ప్రతి సంవత్సరం పండుగ సెలవులు ఇవ్వాలని నిబంధనలు ఉన్న శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని వాపోయారు. 1965 బోనస్ చట్ట ప్రకారం ప్రతి కార్మికునికి దసరా దీపావళి సందర్భంగా బోనస్ ఇచ్చేలా యాజమాన్యం సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. యూనిఫామ్, సేఫ్టీ కల్పించకుండా విధులు నిర్వహిస్తున్నారని,అనేకమంది మైనర్ పిల్లలతో పని చేయించుకుంటున్నారని గుర్తు చేశారు. బొల్లారం,పటాన్‌చెరు, ఇస్నాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎలాంటి రవాణా సౌకర్యం కల్పించకుండా కార్మికుల జీతాల నుంచే కోత విధిస్తున్నారని,కార్మికుల జీతాలు బ్యాంక్ అకౌంట్లో డిపాజిట్ చేయకుండా,నగదు రూపంలో చేతికి ఇస్తున్నారని,ఇదేమి పద్ధతి అని ప్రశ్నించారు. ప్రతిరోజు రెండు గంటల ఓ.టి. పెట్టి, కేవలం 50 రూపాయలు మాత్రమే యాజమాన్యం ఇస్తుందని ఆరోపించారు. తమ హక్కుల కోసం ప్రశ్నించే కార్మికులను యాజమాన్యం కక్ష కట్టి ఉద్యోగాల నుంచి తొలగిస్తుందని మండిపడ్డారు. యాజమాన్యం తెల్ల కాగితాల పైన కార్మికులతో సంతకాలు పెట్టించుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు చెప్పారు. యాష్ ఇంటర్నేషనల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ నాలుగు ప్రకారం 23,800 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని,దసరా దీపావళి సమీపిస్తున్న నేపథ్యంలో బోనస్ చట్ట ప్రకారం ప్రతి కార్మికునికి బోనస్ చెల్లించాలని,ఇతర చట్టపరమైన ప్రతి సౌకర్యం కార్మికులకు అందేలా జిల్లా కార్మిక శాఖ అధికారులు పరిశ్రమ యాజమాన్యం,కాంట్రాక్టర్లు, పరిశ్రమ కార్మికులతో వెంటనే సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని,లేనిపక్షంలో కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని

ఈ సందర్భంగా ఆయన హెచ్చరిం చారుఈ కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి కే. రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి.పాండురంగారెడ్డి,ఏ మాణిక్యం, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**దుబ్బాక అక్షర ప్రతినిధి :**



ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కటలు నిండడంతో పంటలు కూడా నీట మునిగిపోయాయి. మునిగిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి వర్షాల వలన దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి మత్తడి దుంకుతున్నాయి. వరద నీటితో కొన్ని ప్రాంతాలలో పంట పొలాలు నీట మునిగిపోయాయి. అలా నీటితో నిండిపోయిన పంట పొలాలను పరిశీలించి వాటిని రక్షించుకోవడానికి రైతులకు పలు సూచనలు చేశారు. వీలు ఉన్న చోట పంట పోలలా నుండి నీరు వెళ్ళే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకొంటే పంట నష్టం తగ్గించే అవకాశం ఉంటదన్నారు. అదే విధంగా వర్షాలు తగ్గిన తర్వాత నీటిలో మునిగిన పంటలకు 19.19.19 ఒక కేజీ మరియు ఫార్ములా- 4 ఒక కేజీ ఎకరానికి పిచికారీ చేసుకున్నట్లు అయితే నీట మునిగినా పంటలు తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటి వరకు మన మండల పరిధిలో ప్రాథమికంగా వరి 183 ఎకరాలలో , ప్రత్తి 52 ఎకరాలలో దెబ్బతినట్లు ప్రాథమికంగా అంచనా వెయ్యటం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- రాయపోల్ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కటలు నిండడంతో పంటలు కూడా నీట మునిగిపోయాయి. మునిగిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి వర్షాల వలన దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి మత్తడి దుంకుతున్నాయి. వరద నీటితో కొన్ని ప్రాంతాలలో పంట పొలాలు నీట మునిగిపోయాయి. అలా నీటితో నిండిపోయిన పంట పొలాలను పరిశీలించి వాటిని రక్షించుకోవడానికి రైతులకు పలు సూచనలు చేశారు. వీలు ఉన్న చోట పంట పోలలా నుండి నీరు వెళ్ళే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకొంటే పంట నష్టం తగ్గించే అవకాశం ఉంటదన్నారు.

అదే విధంగా వర్షాలు తగ్గిన తర్వాత నీటిలో మునిగిన పంటలకు 19.19.19 ఒక కేజీ మరియు ఫార్ములా- 4 ఒక కేజీ ఎకరానికి పిచికారీ చేసుకున్నట్లు అయితే నీట మునిగినా పంటలు తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు.

ఇప్పటి వరకు మన మండల పరిధిలో ప్రాథమికంగా వరి 183 ఎకరాలలో , ప్రత్తి 52 ఎకరాలలో దెబ్బతినట్లు ప్రాథమికంగా అంచనా వెయ్యటం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో చెరువులను తలపించే రోడ్లు

**ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఐ(ఎం) పోరాటాలకు సిద్ధం కావాలి**

**సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో గాలెంక అయోధ్య ఇంటి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్ల పరిస్థితి వర్షం వస్తే చెరువులను తలపించే విధంగా ఉన్నాయి బస్టాండు నుండి రచ్చబండ వరకు కామిశెట్టి రాములు ఇంటి ముందు గుంతలు ఏర్పడి చెరువుల నీళ్లు ప్రవహిస్తున్నాయని రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అన్నారు బిసి కాలనీ ముదిరాజుల కాలనీలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ సిసి రోడ్డు పలగడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పబ్లిక్ నల్ల మోరిలోనే ఉండడంతో నీళ్లు వాడడంతో రోగాల బారిన పాడే ప్రమాదం ఉందని కనీసం బాధ్యతలు కూడా నెరవేర్చకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సిపిఎం మండిపడ్డారు డ్రైనేజీ మరమ్మత్తులు చేపట్టి సిసి రోడ్డు వేయాలని అన్నారు అధికారులు స్పందించి ఈ సమస్యను త్వరితగతన పూర్తి చేయాలి ఊర్లో కోతుల బెడదతో ఇండ్లలోకి కోతులు వచ్చి సమానులను ధ్వంసం చేస్తూ కిరాణా షాపుల్లో వస్తువుల్ని వ్యాపారులని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ప్రజలు తెలియజేశారు కోతుల బెడద గ్రామ పంచాయతీ బాధ్యత తీసుకొని కోతులని పట్టించి అడవిలో వదిలేయాలని అన్నారు. రైతులకు ఎరువుల సమస్య తీవ్రతరంగా ఉందని అందుబాటులో యూరియా ఉంచాలని గతంలో ధర్నా నిర్వహించామని ఈ కేంద్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోలేని స్థితిలో ఉంది. అని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాటాలు చెప్తారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు భీమ్మెంటు బిల్లు రానివారికి తక్షణమే బిల్లు ఇవ్వాలని కోరారు. స్థానిక సమస్యలపై సెప్టెంబర్ 1న తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకి ప్రజలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కోమ్ము లక్ష్మయ్య, పెరుమాండ్ల కృష్ణయ్య, జయసుధ శోభ వెంకటయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్‌ను సన్మానించిన తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ముజాహిద్ ను శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మైనార్టీ సంక్షేమ శాఖ ఛాంబర్ లో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పూల మాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపకులు షేక్ నజీరుద్దీన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ హసన్ ( ముష్టికుంట్ల ) గౌరవ అధ్యక్షులు నేరడ హసన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జానీ మియా జిల్లా కార్యదర్శి అఫ్జల్ కార్యవర్గ సభ్యులు మన్సూర్ అలీ నేలకొండపల్లి అధ్యక్షులు సొందు నాయకులు అమీరు శ్రీరామగిరి జానీమియా ఉపాధ్యక్షులు తూటికుంట్ల ఖాసిం పల్లిపాడు పాషా ఆశ చింతకానిమండల అధ్యక్షులు ఇమామ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారి మహమ్మద్ ముజాహిద్ కు అభినందనలు తెలిపారు.

## అనంతగిరి మండలంలో ఘనంగా జాతీయ క్రీడా,తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**అక్షిత న్యూస్ అనంతగిరి**

మండల పరిధిలోని శాంతినగర్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా,తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు,ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పురుషోత్తమరావు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యం, ప్రశస్థి,తెలుగు సాహిత్యాన్ని వ్యవహారిక భాషలో రాయడానికి గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేసినట్లు కొనియాడారు. అలాగే భారతదేశం తరఫున వరుసగా 3 ఒలింపిక్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించి పెట్టి, భారత హాకీ స్వర్ణ యుగానికి ధ్యాన్ చంద్ నాంది పలికారన్నారు .మహనీయుల కృషి,పట్టుదలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులంతా ధ్యాన్ చంద్‌ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో తద్వారా జీవితంలో ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు జయ,వాహిని, మాధవి,శ్రీధర్ ,గురుస్వామి, గోవింద్ రెడ్డి,హర్షవర్ధన్,శ్రీనివాస్, రవి,లింగయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగ్ బర్త్‌డే స్పెషల్ మ్యాష్ అప్ విడుదల




టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలున్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మథుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జుననే. నటనలో శివ నుంచి మొదలు ఇక తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. 66 ఏళ్ల వయసులోనూ భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలతో అలరిస్తున్నాడీ హీరో. శుక్రవారం అక్కినేని హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాల్లోని కొన్ని పాత్రల ఫేమస్ డైలాగులతో చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'ఈ ఫీల్డ్‌లో కొత్తగా ట్రై చేయాలంటే నేనే' అంటూ నాగార్జున డైలాగ్ ఆకట్టుకుంటోంది. నాగ్ బర్త్ డే సందర్భంగా అయనకు సినీ రాజకీయ ప్రముఖులు,అభిమానులు విషెస్ తెలిపారు.

## డ్యూడ్ మూవీ నుంచి సాంగ్ విడుదల




'లవ్‌టు-డే'తో తెలుగు ప్రేక్షకులనూ ఆకట్టుకున్న తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'డ్యూడ్'. టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండడం విశేషం. మమితా బైజు హీరోయిన్. కీర్తిస్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. దీపావళికి సినిమాని విడుదల చేయనున్నారు. ప్రచారంలో భాగంగా తొలి పాటను రిలీజ్ చేశారు. సానపాటి భరద్వాజ్ పాత్రుడు సాహిత్యం అందించారు. స్వీయ సంగీత దర్శకత్వంలో సాయి అభ్యంకర్ పాడారు.



టైటిల్‌కు తగ్గట్లే ఉప్పెనలా ఇండస్ట్రీకి దూసుకొచ్చిన బ్యూటీ కృతి శెట్టి. ఏం జరిగిందో తెలుసుకుని తేరుకునేలోపే ఉప్పెన, శ్యామ్ సింగరాయ్, బంగార్రాజుతో దెబ్బకు గోల్డెన్ లెగ్ అయిపోయింది. కానీ అంతలోనే టైమ్ టర్న్ అయింది.. వరసగా ఫ్లాపులొచ్చాయి. మాచర్ల నియోజకవర్గం, వారియర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, కస్టడీ, మనమే ఫ్లాపులతో కృతి శెట్టి రేంజ్ ఒక్కసారిగా పడిపోయింది. తెలుగులో కృతికి ఆఫర్స్ నిల్.. ఇక్కడ మనమే తర్వాత పూర్తిగా ఖాళీ అయిపోయారు.

## ఆఖరి అస్త్రాన్ని ప్రయోగించిన కృతి శెట్టి..

ఇదే సమయంలో తమిళ, మలయాళం నుంచి మాత్రం ఈమెకు ఆఫర్స్ బాగానే వస్తున్నాయి. మలయాళంలో ఆర్మ్ సినిమాతో బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన కృతి.. తమిళంలోనూ కార్తి, జయం రవి, ప్రదీప్ రంగనాథన్ లాంటి హీరోలతో నటిస్తున్నారు.ఒకప్పుడు సోషల్ మీడియాలో మాత్రమే గ్లామర్ షో చేసిన కృతి శెట్టి... ఇప్పుడు సినిమాల్లోనూ మొదలు పెట్టారు. విఘ్నేష్ శివన్ తెరకెక్కిస్తున్న లైక్‌లో కృతి గ్లామర్ ప్రధానాకర్షణ. అలాగే వా వాతియార్‌లోనూ ఫుల్లుగా అందాలను ఆరబోస్తున్నారు బేబమ్మ. ఇక సోషల్ మీడియాలో చెప్పనక్కర్లేదు.. మొత్తానికి అందమే ఆయుధంగా దూసుకు పోతున్నారు ఈ బ్యూటీ.

## అఖండ-2 విడుదల మరింత ఆలస్యం

విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' విడుదల వాయిదా పడింది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని




విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడించడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. 'అఖండ'కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.




## జాన్వీ మూవీ సన్నీ సంస్కార్ కీ తులసి కుమారి

జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ జంటగా నటిస్తున్న చిత్రం 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'. జాన్వీ లేటెస్ట్ చిత్రమిది. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో శశాంక్ ఖైతాన్ తెరకెక్కిస్తున్నారు. దసర కానుకగా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్నట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది.



## కుర్రాళ్లను క్లీన్ బౌల్డ్ చేస్తున్న హనీరోజ్..

ఒకే ఒక్క సినిమాతో తెలుగు ప్రేక్షకులను క్లీన్ బౌల్డ్ చేసింది అందాల భామ హనీరోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ బ్యూటీ తెలుగులో నటసింహం నందమూరి బాలకృష్ణ సరసన వీరసింహారెడ్డి సినిమాలో సందడి చేసింది. చూడటాన్ని చబ్బీగా ఉండే ఈ చిన్నది.. తన అందంతో కవ్విస్తుంది. వీరసింహారెడ్డి సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ అలరించింది హనీ రోజ్. అయితే వీరసింహారెడ్డి ఆమె ఫస్ట్ తెలుగు సినిమా కాదు. ఈ వర్షం సాక్షిగా అనే మూవీతో 2014 ఆమె తెలుగు ఆడియెన్స్‌ను పలకరించినా.. ఆ సినిమా అంతగా క్లిక్ అవ్వలేదు. అయితే బాలయ్య సినిమా తర్వాత ఈ చిన్నది తెలుగులో మరో సినిమాలో కనిపించలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది. ఇక సోషల్ మీడియాలో హనీ రోజ్ ఎంత యాక్టివ్. ఎప్పటికప్పుడు ఫోటోలు పెడుతూ కుర్రాళ్లను కవ్విస్తూ ఉంటుంది. మూవీస్ కంటే షాపింగ్ మాల్స్ ఓపెనింగ్స్ తోనే ప్రస్తుతం ఎక్కువగా గడిపేస్తుంది హనీరోజ్. తెలుగులో వీరసింహారెడ్డి సినిమా చేసిన ఈ అమ్మడు ఇప్పుడు కనిపించకుండా పోయింది. సోషల్ మీడియాలో హనీ రోజ్ షేర్ చేసే ఫోటోలకు కుర్రాళ్లలో విపరీతమైన క్రేజ్ ఉంది. తాజాగా ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. చీరకట్టులో కుర్రాళ్ళ గుండె గుల్ల చేస్తుంది హనీరోజ్.

# అవినీతి శాఖ అధికారులకు చిక్కిన కిల వరంగల్ తహసిల్దార్

**పైసలిస్తేనే ఫైలు కదిలేది, అవినీతి ధనంతో అందలమెక్కిన వైనం**

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ జిల్లా లోని కిలా వరంగల్ మండల తహసీల్దార్ బండి నాగేశ్వర్ రావు పైన అక్రమ ఆస్తులకేసు నమోదు చేసిన తెలంగాణ అనినీతి శాఖ అధికారులు. అతని బంధువులకు సంబంధం గల 7 ప్రదేశాలలో సోదాలు నిర్వహించి భవనం (1.15 కోట్లు), 17.10 ఎకరాల (1,43 కోట్లు) వ్యవసాయ భూమి, ఆభరణాలు (బంగారం - 70 తులాలు వెండి 1.791 కిలోలు), చేతి గడియారాలు - 23, వాహనాలు (నాలుగు చక్రాల వాహనాలు - 2 ద్విచక్ర వాహనం - 1) గృహోపకరణాలు వంటి స్థిర చరాస్తులు కలిగి ఉన్నట్లు గుర్తించినారు. గుర్తించిన ఆస్తుల విలువ డాక్యుమెంట్ విలువ ప్రకారం దాదాపు రూ.5,02,25,198 రూపాయలుగా నిర్ధారించారు. ఇంకా కేసు కేసు దర్యాప్తులో ఉన్నట్లు సోదాలు ఇంకా నిర్వహిస్తున్నట్లు కేసు పూర్తయిన అనంతరం వివరాలు వెల్లడిస్తామని అవినీతి శాఖ అధికారులు వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ సేవలు చేసేందుకు లంచాలు అడిగితే అవినీతి శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులు వెల్లడించారు.

# విద్యా బుద్దులు నేర్పిన కళాశాలను అభివృద్ధి చేస్తా

**ఎంపీ పార్ధసారధిరెడ్డి**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**



ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామానికి చెందిన హెట్రో డ్రగ్స్ పార్మాసూటికల్ అధినేత మరియు రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్ధసారథిరెడ్డి ని శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. భాగ్యలక్ష్మి అధ్యాపక బృందంతో కలసి గ్రామానికి వచ్చిన బండి పార్ధసారధి రెడ్డి ని మార్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పార్ధసారథిరెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం స్పాన్సర్ చేసిన కళాశాలలో చదినిన విద్యార్థులకు ఉచితంగా సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో సీటు కేటాయిస్తామని, బైపిసి చదివిన విదార్థులకు ఉచిత నర్సింగ్ సీటు ఇస్తామని తెలిపారు. అదే విధంగా బండి సోమకాంతం కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులకు చదువు పూర్తయిన తరువాత ఉద్యోగాలను ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కళాశాలలోని కొన్ని మౌళిక వసతుల గురించి ప్రిన్సిపాల్ అడుగగా వాటిని వెంటనే మంజురు. చేస్తానని హామీ ఇచ్చారు. తను చదువుకున్న సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కూడా అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం రోజు వ్యాయామ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు హాజరై భారత హాకీ జట్టు మాజీ కెప్టెన్, హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయురాలు చిరుమామిళ్ల పద్మావతిని ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.ఎల్.వి. రాంబాబు, బొంతు శ్రీనివాసరావు, పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ సమద్ తదితరులు పాల్గొని ఉపాధ్యాయురాలి క్రీడా రంగ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర అపూర్వమని అభిప్రాయపడ్డారు. ఈ వేడుకకు మండల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, పాఠశాల సిబ్బంది సమష్టిగా హాజరయ్యారు.

# ఆటోయజమానివెంకటేశ్వర్లును సన్మానించిన డిఎస్పీ శ్రీధర్ రెడ్డి





**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన కొల్లూరు వెంకటేశ్వర్లు 41 ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాడు. ఆ క్రమంలో నిన్న శుక్రవారం రోజు హుజూర్నగర్ రోడ్డు లో ఉన్నటువంటి అమృత హాస్పిటల్ వద్ద ఒక వృద్ధ మహిళని ఆటోలో ఎక్కించుకొని ఆ తదుపరి ఆమెను బస్టాప్లో వదిలి వెళ్ళినాడు. ఆ మహిళ లక్ష రూపాయల నగదు గలిగిన బ్యాగును ఆటోలో మర్చిపోవడం జరిగింది. సదరు బ్యాగును గమనించిన కొల్లూరు వెంకటేశ్వర్లు నిజాయితీగా అట్టి బ్యాగును తిరిగి అ మహిళ దగ్గరికి వెళ్లి బ్యాగుతో సహా నగదును తిరిగి ఇవ్వడం జరిగింది. స్వార్ధంతో కూడిన సమాజంలో ఇటువంటివారు ఉండటం చాలా అరుదు. ఇలాంటి వ్యక్తికి నిస్వార్థంగా నిజాయితీగా తనకు దొరికిన లక్ష రూపాయల నగదును తిరిగి యజమానికి అప్పగించిన కొల్లూరు వెంకటేశ్వర్లు ని ఈరోజు కోదాడ డి.ఎస్.పి శ్రీ ఎం శ్రీధర్ రెడ్డి వ్యక్తిగతంగా తన కార్యాలయానికి ఆహ్వానించి వారి కుటుంబ సభ్యులకు సమక్షంలో సన్మానించి అభినందించడం జరిగింది. కోదాడ ప్రజలు సదరు వెంకటేశ్వర్లు ఆటో నెంబర్ 04 8998 లో ప్రయాణం చేసి తనకు తగిన గుర్తింపును ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు

## ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు

# సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలి**

**క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు క్రీడాకారులు పోటీపడాలి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవలు ఆయన గొప్పతనాన్ని క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రీడల పోటీల వలన ఆరోగ్యం ఉల్లాసం సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక మానసిక పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. భారత దిగ్గజం హాకీ ఆటగాడు దేశానికి, క్రీడా రంగానికి ధ్యాన్‌చంద్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు. భారతదేశానికి క్రీడల్లో కీర్తి సంపాదించి పెట్టిన క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపడం అభినందనీయమన్నారు.

యువతకు క్రీడా స్ఫూర్తినిచ్చేందుకు ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి క్రీడల్లో చేరేవారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో స్టేడియాల సమర్థ వినియోగం అధునాతన పరికరాలు కోచ్‌లకు మంచి ప్రమాణాలతో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మంత్రుల సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ ఇన్ డోర్ స్టేడియంలో యునెక్స్ సన్ రైజ్ 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాలబాలికల బాట్మెంట్ చాంపియన్ షిప్ పోటీలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాంఛనంగా ప్రారంభించారు.

ముందుగా శుక్రవారం ఉదయం 3కె రన్ ను సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి 3కె రన్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఇల్లెందు క్రాస్ రోడ్, జిల్లా కోర్టు ఇందిరనగర్ సెంటర్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా రన్ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు అధికారులు కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

**తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 1న మధ్యాహ్నం 2.00 గంటలకు సిపిఎస్ రద్దుకై టీజీఈ జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డి రాష్ట్ర కమిటీలు. సిపిఎస్ రద్దుకై తలపెట్టి న చలో హైదరాబాద్ ప్రోగ్రామును ఉద్యోగులు ఉపాధ్యాయులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఎస్ ఉద్యోగులకు నామినల్ గా పెన్షన్ ఉంటుంది ఇది నష్టదాయకం నెలకు 10,000/- లోపే ఉంటుంది. ఉద్యోగి పదవి విరమణ చేసిన తర్వాత డిఏ పిఆర్ సి లు రావు హెల్త్ కార్డు వర్తించదు. సిపిఎస్ ఉద్యోగి దాచుకున్న డబ్బులో కేవలం 60% మాత్రమే ఇస్తారు, అందులో స్టేట్ జీఎస్టీ మరియు సెంట్రల్ జీఎస్టి కట్ చేస్తారు. ఉద్యోగికి పెన్షన్ కమ్యూటేషన్ సౌకర్యం ఉండదు. ఉద్యోగి పదవి విరమణ అనంతరం మరణిస్తే ఆ కుటుంబనికి ఎటువంటి పెన్షన్ సౌకర్యం వర్తించదు. ఇలా ఎన్నో నష్టదా యకమైన అంశాలు ఉన్న నేపథ్యంలో పదవీ విరమణ పొందిన తర్వాత ఆర్థికపరమైన ఆరోగ్య పరమైన సామాజికపరమైన సమస్యలను ఎదుర్కోవడం బహుకష్టమ వుతుంది. అందుకే రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల ందరూ సిపిఎస్ రద్దు చేయించుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయించుకొనుటకు వి లచ్చి రెడ్డి తలపెట్టిన సెప్టెంబర్ 1 చలో హైదరాబాద్ ప్రోగ్రాం ని వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉన్నది. ఓపిఎస్ వలన పూర్తి భద్రతతో కూడుకున్న పదవి విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం కలిగి ఉన్నది. ఉద్యోగిపదవి విరమణ అనంతరం పిఆర్సి లు ఇస్తారు. ఓ పి ఎస్ ఉద్యోగి పదవీ విరమణ చేసిన అనంతరం మరణిస్తే అతని పెన్షన్ బేసిక్ నుండి 50% అతని భార్యకి చెల్లిస్తారు పెన్షన్ గా జీపీఎఫ్ అమౌంట్ మొత్తం ఇంట్రెస్ట్ తో చెల్లిస్తారు. ప్రతి సిపిఎస్ ఉద్యోగి బాధ్యతగా కదిలి వచ్చి మన ఐక్యతను చాటి చెప్పి మన సమస్య తీవ్రతను ప్రభుత్వాలకు తెలియజేసి వారిచ్చిన మ్యానిఫెస్టో హామీని అమలు చేయించుకొనుటకు చలో హైదరాబాద్ ప్రోగ్రాం జయప్రదం చేయాలన్నారు. అందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పూర్వ వీఆర్వో వీఆర్ఏ సోదర సోదరీమణులు అందరూ వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.

# అక్రమకేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**నాడు బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి ప్రథమస్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను నేటి ప్రభుత్వ హయాంలో 64వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ**

**పోరాడి తెలంగాణ సాధించుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు కేసులకు భయపడరు**

**బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు**

**పగడాల నాగరాజు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమకేసులు పెట్టడం కాదు అభివృద్ధికి ఆమడ దూరంలోకి పడిపోయి నగర ప్రజలు అవస్థలు పడుతున్నారని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ మక్బూల్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవనంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో 48 వ డివిజన్ లోకి నీళ్ళు వస్తె జేసీబీ లతో కార్పొరేటర్ పనులు చేపిస్తే కాంగ్రెస్ నాయకులు వాళ్ళు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా మేయర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సమావేశం ఏర్పాటుచేసి మా కార్పొరేటర్ మీద అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. అభివృద్ధికిఒకటి కాదు 10 జేసీబీ లు పంపించి పని చేయండన్నారు. మీరు భయపడితే భయపడటానికి మేము మామూలు కార్యకర్తలం కాదు బీఆర్ఎస్ కార్యకర్తలం నిత్యం పోరాటాలు చేసే పార్టీ కార్యకర్తలం అన్నారు. నగర జనాభా డెంగ్యూతో ఆసుపత్రి పాలు అవుతుంటే అర్థమవుతుంది కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఎలా ఉందో అని ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమయంలో ప్రథమ స్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను 64 వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కాలుపైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లు 50 వేలు లక్షకు అమ్ముకుంటున్నారని ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ పట్టాలు తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరికాదు. బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. వర్షపు నీళ్లతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని జేసీబీతో పని చేపిస్తుంటే కొంతమంది వాళ్ళెవరో కూడా నాకు తెలియదు అల్లే సాయికిరణ్ అనే వ్యక్తి వచ్చి మాతో వాగ్వాదానికి దిగారన్నారు. వారిద్దరిని ఆపేందుకు నేను వెళ్తే నన్ను పట్టుకొని తోట రామారావు ఖబడ్దార్ అని అదేవిదంగా నన్ను రౌడీ షీటర్ అంటున్నారు దానికి ముందున్న గతం గురించి తెలుసుకోండన్నారు. భగత్ సింగ్ వారసులు అంటున్నారు మీరు కాదయ్య మేము మా కుటుంబం భగత్ సింగ్ వారసులం అని అన్నారు. మీరు మమ్మల్ని ఏదైనా చేస్తా అంటే ఆ లోపే పని ముగిస్తాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే సమయంలో ముగ్గు పోసే సమయంలో కానీ స్థానిక కార్పొరేటర్ గా ప్రోటోకాల్ ప్రకారం ఎందుకు పిలవలేదని నిలదీశారు. అభివృద్ధి చేస్తున్న మా పైన అక్రమ కేసులు పెట్టడం కాదు,

మమ్మల్ని ఇబ్బంది కి గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్ మాటేటి నాగేశ్వరరావు తోట వీరభద్రం రుద్రగాని ఉపేందర్ పొన్నం వెంకటేశ్వర్లు ఎర్ర అప్పారావు పాలడుగు పాపారావు వంగల వెంకట్ చేతి కృష్ణ మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లె సాయి కిరణ్ పై బిఆర్ఎస్ నాయకులు దాడిని ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 49వ డివిజన్ గణేశ్ నగర్ పరిసరాల్లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్ ఖమ్మ కార్పొరేషన్ మేయర్ పూనకల్ల నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ మార్కెట్ చైర్మన్ హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం త్రీ టౌన్ ఇంచార్జ్ ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర తిలక్ నాయకులు మాట్లాడుతూ భారీ వర్షంతో ఇళ్లలోకి నీరు వచ్చి చేరింది. స్థాని కుల సమాచారంతో సమస్యను స్థానిక కాంగ్రెస్ నాయకుడు అల్లె సాయి కిరణ్ మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేయర్ యంత్రాన్ని పంపించడంతో నీరు వెళ్లి పోయేలా దగ్గర ఉండి కాల్వ శుభ్రం చేయిస్తు న్నారు. అక్కడికి వచ్చిన స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ భర్త రామారావు కొడుకు రమేశ్ మరికొందరు సాయికిరణ్ ని దుర్భాష లాడటంతో పాటు దాడి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వివరించినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య కార్పొరేటర్లు కబోజడ్ల సత్యనారాయణ బాణాల లక్ష్మణ్ ప్రసన్న కృష్ణ షేక్ రజ్వి జహీర్ వారా శివ సారంగపాణి హరీష్ అశోక్ ఉపేందర్ సింగం అంజయ్య తరుణ్ రామకృష్ణ లింగస్వామి శంషుద్దీన్ తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# ధర్మశాల మాజీ చైర్మన్ చెరుకు యాదయ్య ను పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, అక్షిత ప్రతినిధి:**

చౌటుప్పల్ పట్టణానికి చెందిన ధర్మశాల మాజీ చైర్మన్ చెరుకు యాదయ్య ఇటీవల అనారోగ్యనికి గురైన విషయం తెలుసుకొని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి యాదయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి,కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పారు ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతి కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు వారి వెంట యువజన కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షులు చెరుకు లింగస్వామి,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా, మొగుదాల రమేష్,బత్తుల విప్లవ్,బొంగు జంగయ్య తదితరులు ఉన్నారు

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శనివారం | 30 | ఆగస్టు | 2025 | పేజీలు: 08




కుత్బుల్లాపూర్ , గాజులరామారం జంట సర్కిల్‌ల్లో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ మౌనం

సీజ్ చేసిన భవనాలు మళ్ళీ ప్రారంభం

బల్దియా ఆదాయానికి భారీ గండి

# నీకింత... నాకెంత?

## అక్రమార్కులకు అడ్డుకట్టేది !

**అక్షిత న్యూస్ /గాజులరామారం :** అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్కటై నీకింత... నాకింత చందంగా పరిణమించింది. అడ్డు కట్ట వేయాల్సిన అధికారులే కాసులకు కక్కుర్తి పడి ప్రేక్షక పాత్ర పోషించే పరిస్థితి. అధికారం అండతో అక్రమాలకు అడ్డు కట్టేది? కాసులకు కక్కుర్తి పడి అక్రమ భవనాలను నిలువరించే పరిస్థితి లేదు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని 130వ డివిజన్, సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్ , మయూర బార్ వెనకాల తదితర ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు ఇప్పుడు కురుస్తున్న వర్షం వలె ఉధృతిగా సాగుతున్నాయి. పదుల సంఖ్యలో అక్రమ షెడ్లు, వాణిజ్య నిర్మాణాలు ఒకదానిపై మరొకటి ..మిగతా 2లో



# ఒక్కచోటే ఓటు

## పంచాయితీల్లో ఓటర్ల లిస్ట్

486 పంచాయతీల్లో 6,94,819 మంది ఓటర్లు

2న తుది ఓటర్ జాబితా

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**సూర్యాపేట టౌన్, అక్షిత న్యూస్ :** సూర్యాపేట జిల్లాలో ఓటుహక్కు కలిగిన వారికి ఒకే ప్రాంతంలో ఒకే ఓటు ఉంటుందని, మృతి చెందిన వారి ఓట్లను కుటుంబ సభ్యుల అనుమతితో తొలగించడం ..మిగతా 2లో



## “పంచాయతీ”కి

# సన్నద్ధం

ఓటర్ల జాబితా షెడ్యూల్‌పై అవగాహన

ముసాయిదా జారీ అభ్యంతరాలు ఉంటే తెల్పండి

కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** గ్రామ పంచాయతీ ఎన్నికల - 2025 నిర్వహణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టరేట్ విసి.కాన్ఫరెన్స్ హాల్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు . ఈ ..మిగతా 2లో

## మూడు అంతస్తులు 82 వేల చ.అ.

# విస్తీర్ణం

భవనం త్వరగా పూర్తి చేయాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ భవనం గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ లోగా, మొత్తం భవనాన్ని వచ్చే సంవత్సరం జూన్ 2 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి ..మిగతా 2లో

## “పంచాయతీ”కి సన్నద్ధం



**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయనైనదని, వార్డుల వారీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా షెడ్యూల్ పై అవగాహన కల్పించారు.

మండల స్థాయిలో నేడు 30.08.225 న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

**గురువారం (28.8.25) న ముసాయిదా వార్డ్ వారిగా ఓటర్లు జాబితా**

జాబితా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రచురించడం జరిగినదని, అట్టి జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉన్నచో ఆగస్టు 28 నుండి ఆగస్టు 30 వ తేదీ సాయంత్రంలోగా ఎం.పి.డి. ఓ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా అభ్యంతరాలను తెలపాలని, అభ్యంతరాలను స్వీకరించిన ఎంపీడీవోలు పరిశీలించి తగు సవరణలు చేసి తుది జాబితా ప్రచురణ జై జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలని, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితా జిల్లా కలెక్టర్ కు ఆమోదం కొరకు సమర్పించాలని అన్నారు. సెప్టెంబర్ 2 న

(తేది 02.09.225) వార్డ్ వారీగా తుది ఫోటో ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిపిఓ పార్థ సారథి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కచోటే ఓటు



**మొదటి పేజీ తరువాయి...**

జరుగుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో, అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ బూత్ ల వద్ద జాబితా ప్రచురణ వంటి అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఓటరు జాబితాను గ్రామ పంచాయతీలలో ప్రచురించడం జరిగిందని, జిల్లాలో 486 గ్రామ పంచాయతీలలో మొత్తం 6,94,819 మంది ఓటర్లు, 4388 వార్డులు, 4403 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 30 న మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తామన్నారు. ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా అదేరోజు ఎంపిడిఓలకి తెలియజేయాలన్నారు. అభ్యంతరాలను సవరించి సెప్టెంబర్ 2 న తుది ఓటర్ జాబితాను ప్రచురిస్తామన్నారు.

**కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**

జిల్లా కేంద్రంలోని గిరి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలు, రికార్డులు, మందులను పరిశీలించారు. ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పట్టణ పోలీసు స్టేషన్ పక్కన గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల పఠన శక్తిని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, మంచి నీరు, ఇతర సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# నీకెంత... నాకెంత?

**మొదటి పేజీ తరువాయి...**

పుట్టుకొస్తున్నా మునిసిపల్ అధికారులు, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది మాత్రం నిశ్శబ్దంగా చూస్తూ చేతులు దులుపుకుంటున్నారు. గాజులరామరం సర్కిల్ మహాదేవ్ పురం , జగద్గిరిగుట్ట , షాపూర్ నగర్ లో కూడ ఇదే పరిస్థితి

**ప్రజల్లో ఒకే ప్రశ్న - “ఇది అధికారుల అనుమతి లేకుండా సాధ్యమా ?”**

నోటీసులు ఇచ్చామంటూ పేపర్ లు చూస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు. వాస్తవానికి ఆ నోటీసులు అక్కడే కాగితపు మూటగా మిగిలిపోతున్నాయి తప్ప అమలు మాత్రం శూన్యం. స్థానిక బీఆర్ఎస్ నాయకులు , టౌన్ ప్లానింగ్ అధికారులు సహకారంతో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలకు ఆధ్యం . “అధికారుల అండా, ప్రజాప్రతినిధుల సహకారం ఉంటే అక్రమం కూడా సక్రమం అవుతుంది” అన్న సామెత సుభాష్‌నగర్ పరిస్థితులకు అచ్చొచ్చినట్లు సరిపోతోంది. ఈ నిర్మాణాల వెనక పెద్ద వ్యాపారం నడుస్తోందని స్థానికులు ఆరోపణ . నిర్మాణం చేసుకునే వారిని ‘రెగ్యులరైజేషన్’ పేరుతో వసూళ్లు, వాటా పంచుకునే అధికార-









ప్రజాప్రతినిధుల కలయిక ఇదే అసలు లోగుట్టు అని ప్రజలు అనుకుంటున్నారు . “లోగుట్టు పెరుమాళ్‌కే ఎరుక” అన్నట్టుగానే, ఈ గూడుపుటాని వెనకున్న వీరిద్దరి మైత్రి అందరికీ తెలిసిన రహస్యంగా మారింది.

ఇక అక్రమ షెడ్ల పెరుగుదలతో రహదారులు మరింత ఇరుకవుతున్నాయి. పైప్‌లైన్ రోడ్డంతా అసలే రద్దీ. ఇప్పుడు ఇలాంటి నిర్మాణాలు రహదారిని మరింత కష్టసాధ్యంగా మార్చేశాయి. వాహనదారుల కష్టాలు రెట్టింపు కాగా, సాధారణ ప్రజల జీవనోపాధి కూడా ఇబ్బందుల పాలు అవుతోంది.

“నగర అభివృద్ధి” అనే పేరు మీద టౌన్ ప్లానింగ్ అధికారులు ఎప్పుడూ కఠిన చర్యలు తీసుకోవాలని చెబుతారు. కానీ ఆ కఠినత ఎప్పుడూ పేదరికంలో ఉన్న చిన్న కూలీల గుడిసెల వద్దే కనిపిస్తుంది. పెద్ద పెద్ద అక్రమ షెడ్లకు మాత్రం మౌనం వహిస్తున్నారు. ఇదే నూతన ప్రజపాలన ?

సుభాష్‌నగర్‌లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న కొద్దీ ప్రజల ఆగ్రహం మరింత ఎక్కువైతుంది . అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ నేతల మద్దతు కలగలిపి ఈ ప్రాంతాన్ని అక్రమాల కేంద్రమంగా మార్చేశాయి. ఎవరైనా ఒక్కరు ముందుకు వచ్చి కఠిన చర్యలు తీసుకునే వరకు ఈ పరిస్థితి మారేలా కనిపించడం లేదు.

**బల్దియా ఆదాయానికి భారీ గండి**

ఖజానాకు చేరాల్సిన ఆదాయానికి గండి కొడుతున్న ఇంటిదొంగలేవరూ , కొందరి నాయకుల సహకారంతో ఈ విభాగం నడుస్తుందా ? లక్షలాది రూపాయలను కొందరు అధికారులు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించాలని ప్రజలు కోరుతున్నారు.



# మూడు అంతస్తులు 82 వేల చ.అ. విస్తీర్ణం

**మొదటి పేజీ తరువాయి...**

అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం అయన పాత కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 82 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తులతో నిర్మిస్తున్న ఈ భవనంలో పూర్తిగా రెవెన్యూ విభాగం, జిల్లా కలెక్టర్ ,అదనపు కలెక్టర్ల ఛాంబర్లు, మంత్రి ఛాంబర్, ఉండేలా ఏర్పాటు చేయాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో పూర్తిగా జిల్లాలోని అన్ని శాఖల అధిపతుల కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను పాత కలెక్టర్ కార్యాలయాన్ని పూర్తిగా ఆధునీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్త కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ హాల్ ను ఫాల్ సీలింగ్,ఎల్ ఈ డి స్క్రీన్లు, అన్ని సౌకర్యాలతో తో నిర్మించాలని చెప్పారు. కొత్త కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ అంచనాలను ఎట్టి పరిస్థితులలో మార్చకూడదని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ నాటికి పూర్తి చేసి ఇవ్వాలని, కార్యాలయ భవనం మొత్తాన్ని జూన్ 2 నాటికి పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. భవన నిర్మాణ పనులు, నాణ్యత పై ప్రత్యేక దృష్టి నిలపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు. నల్గొండ కొత్త కలెక్టర్



కార్యాలయ నిర్మాణం ఆయా జిల్లాలలో ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలభవనాల కన్నా బాగుండాలని అన్నారు. ఈ కార్యాలయం మొత్తం పూర్తి అయితే బయట ఉన్న డిఈఓ ,డిఎంహెచ్ఓ కార్యాలయాలను ఇక్కడికి తీసుకురావడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ దర్గా గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్ల నిర్మాణ పనులపై ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించారు. రెండు గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్లకు సంబంధించి ఇప్పటివరకు 5 కిలోమీటర్ల రోడ్డు పూర్తయిందని ఆర్ అండ్ బి అధికారులు మంత్రికి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఘాట్ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్ అండ్ బి సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి , నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, కాంట్రాక్టర్ రామ్ ప్రసాద్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటిస్తూ.. కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి...

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**అగర్వాల్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడు కుటుంబానికి 60 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కు అందజేత**

**యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం**

**కృతజ్ఞతలు తెలిపిన మృతుడి కుటుంబ సభ్యులు**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటిస్తూ.. కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించారు.గత నెల రోజుల క్రితం..బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు.మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక కార్మికులు,కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆశ్రయించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి 65 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేలా ఒప్పించారు.అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు.ఒప్పందానికి అనుగుణంగా..గురువారం సాయంత్రం పటాన్‌చెరులోని క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు,కార్మిక సంఘాల ప్రతినిధులు,ఇతర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులమీదుగా.. మృతుడి కుటుంబ సభ్యులకు 60 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పరిశ్రమ భద్రత ప్రమాణాలను పాటిస్తూ.. కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలలో పనిచేస్తున్న క్యాజువల్,కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.నష్టపరిహారం డబ్బుని మృతుని భార్యతో పాటు..వారి పిల్లల పేర్లపై ఫిక్స్ డిపాజిట్లు చేసి వారి భవిష్యత్తుకు భరోసా అందిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్,కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్,మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి,గూడెం మధుసూదన్ రెడ్డి,వంగరి అశోక్, చంద్రశేఖర్,పరిశ్రమ ప్రతినిధి నాగరాజు,ఉత్తర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధులు సంజయ్ సింగ్.తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ బిల్లులు వెంటనే చెల్లించాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వెంటవెంటనే బిల్లులు చెల్లించి పనులు పూర్తి చేయాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ లు కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లబ్ధిదారులకు త్వరగా బిల్లులు విడుదల చేసి లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పలు కారణాల వలన పెండింగ్ లో ఉన్న బిల్లులను పరిశీలించి విడుదల చేయాలని సూచించారు. సమావేశంలో మిర్యాలగూడ, వేములపల్లి, అడవిదేవులపల్లి దామరచర్ల తహసీల్దార్లు ఎస్, సురేష్ కుమార్, జవహర్ లాల్, పుష్పలత, ఎంపీడీఓలు ఎం.శేషగిరిశర్మ, డి. జితేందర్ రెడ్డి, మాతంగి రమేష్, పద్మ, సంగీత పంచాయతీ రాజ్, గృహనిర్మాణ శాఖ ఎఇలు పలువురు అధికారులు పాల్గొన్నారు .

# వేణుగోపాలపురంలో సిపిఎం పోరుబాట



**నడిగూడెం, అక్షిత న్యూస్:** నడుగూడెం మండలం వేణుగోపాలపురం గ్రామంలో సిపిఎం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అనేక సమస్యలు పేరుకు పోయాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు కోరట్ల శ్రీనివాస్,రేఖ తిరపయ్య,శాఖ కార్యదర్శి సంపతి పిచ్చయ్య,సంపత్ చిన్న గోపాల్, శ్రీకాంత్, రాములమ్మ, రాంబాయి,వెంకమ్మ, సక్కుబాయి,ఈరమ్మ,నాగమణి, శిరీష, శ్రీలత,వెంకటమ్మ, బుచ్చమ్మ, పూజిత,సంపత్ గోపాల్,ఏడుకొండలు, వెంకన్న, చినరామయ్య, వీరబాబు,ప్రసాద్,పెద్ద గోపయ్య, వెంకన్న, నాగమణి సైదులు,కనకారావు,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో లోపించిన పారిశుద్ధ్యం

**అపరిశుభ్రతగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి**

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్**




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, పరిశుభ్రత పాటించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలను పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకోవటం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల తరగతి గదుల ముందే పిచ్చిమొక్కలు అపరిశుభ్రంగా పెరగడంతో పాములు,దోమలు, పందులు, కోతులు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. వర్షా కాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు సొంత పాఠశాలనే ఇలా అధ్వానంగా ఉంటే మిగతా పాఠశాలలను ఎలా కాపాడతారని ప్రశ్నించారు.వెంటనే పిచ్చి మొక్కలను తొలగించి పాఠశాల ఆవరను పరిశుభ్రంగా ఉంచి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యాదాసు చరణ్, వంగల సాయితేజ,కార్తీక్ సంతోష్, నవదీప్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తెలుగు భాష దినోత్సవ, స్పోర్ట్స్ డే వేడుకలు...




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** శేరిలింగంపల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ "బి. బ్లాకు లో లేనిదే స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ తెలుగు భాషా కోవిదులు గురజాడ గుర్రం జాషువా. శ్రీ శ్రీ దాశరధి కృష్ణమా చార్య, రంగాచార్య. సినారె. శ్రీ కృష్ణ దేవరాయలు. బమ్మెర పోతన్న వంటి కవులను సాహితీ పోషకులు. భాషా పరిశోధకుల చిత్రపటాలు ప్రదర్శించి వారి గురించి తెలియజేయడం జరిగింది అని అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు గ్రాంధికములో ఉన్న సాహిత్యాన్ని ప్రజల వాడక భాషలోకి తీసుకొచ్చారని తెలుగు భాష కోసం 30 సంవత్సరాల ఉద్యమం చేశారని దేశభాషలందు తెలుగు లెస్స . తేనె కన్నా తీయనిది తెలుగు భాష అని శ్రీకృష్ణదేవరాయలు మెచ్చుకున్నారని అమ్మ నేర్పిన భాష అమ్మలాంటి తెలుగు భాషను ఎవరు మరువకూడదని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులతో స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు పిల్లల ఎదుగుదలకు ఆటలు ఎంతో ఉపయోగపడుతుందని చదువుతోపాటు పిల్లలకు ఆటలు ఎంతో అవసరమని మానసికంగా శారీరకంగా కలిగే లాభాల గురించి తెలిపారు, కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఇల్లు కాలిన బాధితునికి ఆర్థిక సాయం అందజేసిన తహసిల్దార్



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండలం లోని రామాపురం గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో ఇల్లు కాలిపోయిన బాధితుడు వారణాసి అంజయ్యకు తహశీల్దార్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకట్ రెడ్డితో కలిసి 5000 రూపాయలు, నిత్యవసర వస్తువులు శు క్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి రాంబాబు, డీలర్ల సంఘం నడిగూడెం మండల అధ్యక్షులు వరికల రమేష్, ఉపాధ్యక్షులు పప్పుల లక్ష్మీ నరసయ్య, ఉపేందర్, వాసు ,కిరణ్, ధనయ్య, సామేలు ,తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేత



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయుతను అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు తోటి మిత్రులు. రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన నన్నెపాక రామ్ కుమార్ తండ్రి నన్నెపాక యాదయ్య అనారోగ్యం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న 2003-04 7%ష్ట్ర% బ్యాచ్ మిత్రులు 17000 వేల రూపాయలు 50 కేజీల బియ్యాన్ని మిత్రుడికి అందజేశారు.

## 31న బీసీల యుద్ధభేరి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పానుగోటి రంగా

**అక్షిత న్యూస్ మునగాల:** మునగాల:- స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్య క్షుడు పొనుగోటి రంగా ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 31న రవీంద్రభారతిలో బీసీల యుద్ధభేరి నిర్వహిస్తున్నట్లు చెప్పారుపార్టీ పరం గా 42 శాతం టికెట్లు ఇస్తామంటే ఒప్పుకునేది లేదని చట్టపరమైన హక్కుగా 42 శాతం రిజర్వే షన్లు ఇవ్వాలని అన్నారుసీఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లు పెంచే విషయంలో ఘర్షణ వైఖరి అవలంబించకుండా సాధించే మార్గాలు పరిశీలిం చాలని సూచించారు అఖిల పక్ష సమావేశాలు, బీసీ సంఘాల సమావేశాలున్యాయ నిపుణులు, అడ్వకేట్లతో సమావేశాలు జరిపి పరిష్కార మార్గాలు సాధించాలని కోరారు. బీసీల యుద్ధభేరికి వివిధ బీసీ సంఘాల నాయకులు, బిసి ఉద్యమకారులు మేధావులువిద్యార్థి సంఘాలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరినారు బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు మహేష్ చారి కోదాడ నియోజకవర్గం బీసీ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ జిల్లా నాయకులు వీరయ్య మహేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబిత ముసాయిదాలో అభ్యంతరాలు తెలియజేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం కలెక్టర్ సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 317 గ్రామ పంచాయతీల పరిధిలోని 2754 వార్డులలో 3,83,736 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న (గురువారం) విడుదల చేశామని చెప్పారు. జిల్లాలోని ప్రతీ గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోపు తెలియజేయాలని, 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురిస్తామని చెప్పారు. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2754 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల చేశామని, వీటిపై అభ్యంతరాలను ఈనెల 30 లోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఐ ఎన్ సి నిహాల్, బిజెపి హరిశంకర్, నిశాంత్, బీఎస్పీ మనీ, సిపిఐ (ఎం) రంగయ్య, ఆల్ ఇండియా మజిలీస్ ఎం. ఏ. సుబాన్, టిడిపి లక్ష్మణ్, వైఎస్సార్ సిపి రజినీకాంత్ తదుతరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పెరిగిన హమాలీల కూలీ రేట్లు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల కిరాణం,సిమెంట్, ఐరన్ దుకాణాల వద్ద మూటలు దిగుమతి,ఎగుమతి చేసే సీఐటీయూ అనుబంధ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ తమ కూలీ ధరల ఒప్పందం గడువు రెండు సంవత్సరాలు ముగిసిందని తిరిగి తమ కూలీ ధరలు 30 శాతానికి పెంచాలని కోరుతూ యజమానులకు ఆగస్టు 06వ తేదీన నోటీసులు ఇచ్చిన విషయం విదితమే.

ఎట్టకేలకు శుక్రవారం యజమానులకు యూనియన్ కు మధ్య కూలీ ధరలను సామరస్యంగా ఇస్తున్న దానికి అదనంగా 20 శాతం పెంచుకునే ఒప్పందాలు చేసుకొన్నారు. తిరిగి సెప్టెంబర్ 1 నుండి పెరిగిన ధరలను రెండు సంవత్సరాలు వరకు అమలులో ఉండేలా తీర్మాని%శీ% చుకున్నారు. ఇరువురు అట్టి ఆమోదపత్రాలపై సంతకాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,హమాలీ వర్కర్స్ నేతలు పరస అప్పారావు, గజ్జెల్లి సత్యనారాయణ,పూరేటి రాంబాబు, గోపి,కనమాల నాగరాజు,దిలీప్,జోజీ,గజ్జెల్లివెంకటేశ్వరరావు,ఈడా రామారావు,సాయి,శ్రీనివాసరావు,శ్రీను,రమేష్,నాగేశ్వరరావు,గోదా పాపారావు,నడ్డి ప్రసాద్, గుంట్రు బజారు,దారా వీరయ్య,శెట్టిమాల సుదర్శన్,కనపర్తి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తున్నా నిందితులపై చర్యలెందుకు తీసుకోలేదు..?

### ఇంటి యజమానికి రక్షణ కల్పించాలని పోలీసులకి ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు




**పినపాక / అక్షిత న్యూస్:** అద్దె ఇంటిని ఆక్రమించడమే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా బేకరీ నడుపుతూ, ఇంటి యంజమానిని మాత్రమే కాకుండా అధికారులను సైతం బెదిరిస్తున్న వారిపై ఇప్పటివరకూ ఎందుకు చర్యలు తీసుకోలేదని తెలంగాణ హై కోర్టు ప్రశ్నించింది. లంచ్ మోషన్ లో అత్యవసర కేసుగా విచారణ చేపట్టిన హైకోర్టు నిందితులపై చర్యలు తీసుకోక పోవడానికి తగిన కారణాలు పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళితే పినపాక మండలానికి చెందిన శనగల పవన్ కుమార్ అతని భార్య బోగటి రమాదేవి ఇద్దరూ ఏడూళ్ళ బయ్యారంలో తమ ఇంటిలో స్థానికంగా ఉండే కొంతమంది వ్యక్తులతో కలిసి కుట్ర పన్ని, అక్రమంగా బేకరీ నడిపిస్తున్నారని, పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డుకు చెందిన సాయిని సాంబశివరావు, నల్లపు రమాదేవి, మణుగూరుకు చెందిన కర్లపూడి సతీష్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కబ్జా చేసే ప్రయత్నంలో స్థానికంగా ఉండే సాయిని సత్యనారాయణ, జి.మురళి, భాస్కర్ రెడ్డిలతో పాటు మరికొంత మంది వ్యక్తులు సంఘాల పేరుతో కబ్జాకి పాల్పడుతూ అధికారుల విధులకి ఆటంకం కలిగిస్తూ, యజమాని ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారనీ, అంతేకాకుండా మండల పరిషత్ అధికారులు పోలీస్ ప్రొటెక్షన్ తీసుకుని అక్రమంగా నడిపిస్తున్న బేకరిపై చర్యలు తీసుకునేందుకు వెళితే స్థానికులలో కొందరితో కలిసి పంచాయితీ సెక్రటరీ, ఇతర అధికారులకి విధులకు ఆటకం కలిగిస్తూ బెదిరింపులకు గురి చేశారనీ ఈ విషయంలో కబ్జాకు పాల్పడిన వారిపై పోలీసు కేసులు నమోదయి ఇప్పటికే రెండుహొలలు గడుస్తున్నాహొటువంటి చర్యలు తీసుకోవడం లేదని, నిందితులను ఈరోజు వరకు అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని అత్యవసర కేసుగా విచారణ చేపట్టిన హైకోర్టు వరుసగా కేసులు నమోదు అవుతున్నా ఇంటి యజమానిని, ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్నహొందితులపై ఈరోజు వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టును ఆశ్రయించిన ముగ్గురు పిటీషనర్లకు పోలీసులు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. నిందితులపై చర్యలు తీసుకోకుండా ఎందులో జాప్యం చేస్తున్నారో వివరాలు తెలపాలనిప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది.

# ఉద్యోగ విరమణ సమాజ చైతన్యానికి బాటలు వేయాలి





**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పకుండా ఉంటుందని అలాగే ఉద్యోగ సమయంలో వారు చేసిన సేవలు విరమణ అనంతరం గుర్తుచేసేలా ఉంటాయని దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల అల్యూమిని సంఘం సభ్యుడు విశ్రాంత ఉపాధ్యాయుడు సమ్మయ్య, సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ అన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలందించి ఆగస్టు చివరిన ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీర సాయి ప్రసాద్ అధ్యక్షతన ఉపాధ్యాయుడు అలుగునూరి సమ్మయ్య,నిర్మల దంపతులను పాఠశాల ఆవరణలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం బందు వర్గం సమక్షంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు అల్యూమినీ సంగం సభ్యుడు సమ్మయ్య,సామాజిక వేత్త డా, పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అనేకమంది విద్యార్థులను చక్కగా తీర్చిదిద్ది వారికి ఉపాధ్యాయుడు గానే కాకుండా ఒక మార్గదర్శి గా, సమాజ హితం కోసం చెడాలవాటులను దూరం చేసి మంచి పౌరులుగా ఎదిగేందుకు అనేక కార్యక్రమాలు రూపొందించి అమలుపరిచిన గొప్ప ఉపాధ్యాయుడిగా పాఠశాలలో మిగతా ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన సమ్మయ్య సార్ ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజ హితం కోరి సేవలందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు పాలడుగుల నిర్మల, ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ కన్నెబోయిన నిశాంత్ ఇమ్మానియేల్ ప్రభాకర్ రాజేష్ లతోపాటు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో ఉద్యోగ విరమణ పొందుతున్న సమ్మయ్య సార్ గురించి కళా ప్రదర్శనలు ఇచ్చారు.ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## యుద్ధప్రాతిపదికన యూరియా రైతులకివ్వాలి

### దామరచర్లలో సిపిఐ ధర్నా



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు యుద్ధ ప్రాతిపదికపైన యూరియా అందించాలని శుక్రవారం ధర్నా చేసి మెమోరాండం ఆర్ఐ సురేందర్ సింగ్ కు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, దామచర్ల సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు డి.శాంత, సిపిఐ సీనియర్ నాయకులు లక్ష్మీనరసింహ రెడ్డి, లక్ష్మి, రవి, పోలేపల్లి రాజేష్ వెంకట్ రెడ్డి, శారద, శీను, నాయక్, శంకర్, రమణ, వెంకన్న పాల్గొన్నారు.

## వినాయక పూజల్లో మార్కెట్ ఉద్యోగులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో వినాయక చవితి పండుగ సందర్భంగా మార్కెట్ కార్యాలయంలో విగ్రహం ప్రతిష్ట చేశారు. మూడవరోజు శుక్రవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిఎన్జీవో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు బాలశెట్టి మధుబాబు, గ్రేడ్ టూ సెక్రెటరీ రఘుపతిరెడ్డి, శ్రీహరి, శ్రీకాంత్, సిబ్బంది చిన్ననాయక్, పురం రవి, నాగార్జునచారి పాల్గొన్నారు.

## నియోజకవర్గం యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్‌గా షేక్ అక్బర్

**నాగారం అక్షిత న్యూస్:** తుంగతుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ గా షేక్ అక్బర్ నియమితులయ్యారు. శుక్రవారం తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ జాబితాను యువజన కాంగ్రెస్ విడుదల చేసింది. తుంగతుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-



ఆర్డినేటర్‌గా షేక్ అక్బర్ నియమితులు కాగా ఈ సందర్భంగా వారు ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం కార్యకలాపాలను ప్రజలకు చేరవేయడంలో నా యొక్క పాత్ర పోషిస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం, స్థానిక సమస్యలను డిజిటల్ వేదికలపై ప్రతిబింబించడంలో ముందుంటానని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి, ప్రజలకు పార్టీ కార్యక్రమాలను మరింత చేరవేస్తారని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి ,భువనగిరి పార్లమెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు,సూర్యాపేట మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వెనారెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు,నాగారం మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, టిపిసిసి నాయకులు చేడే మహేందర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహర్, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, తుంగతూర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్, నాగారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకూబ్ వలి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## మియాపూర్‌లో ఘనంగా నందమూరి హరికృష్ణ వర్ధంతి వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** తెలుగు దేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తనయుడు చైతన్య రథసారథి, నటులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రవాణా మంత్రి గా, ఎంపీ గా సేవలు అందించినదివంగత నందమూరి హరికృష్ణ వర్ధంతి ఆగష్టు 29 సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మియాపూర్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ అభిమానుల సమక్షంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఎం ఆర్ కే చౌదరీ నందమూరి హరికృష్ణ చిత్ర పటానికి పూల మాల తో సత్కరించి ఆయన కి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో మంత్రి గా పార్టీ ప్రచారం లో తండ్రి ఎన్టీఆర్ కి చైతన్య రథం సారథి గా విశిష్టమైన సేవలు అందించిన హరి కృష్ణ ఆగష్టు 29, 2018 మరణించిన నేటి కి తెలుగు సినిమా, రాజకీయ రంగాలలో తన సేవల ద్వారా చిరస్మరణీయులు గా అందరి హృదయాలలో నిలచి ఉన్నారని అటువంటి నటుడు, రాజకీయ నాయకులు హరికృష్ణకి నివాళి అర్పించడం జరిగింది అని ఈ సందర్భంగా ఎం. ఆర్ కే చౌదరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ కే చౌదరీ తో పాటు ఎస్ ప్రసాద్, సి హెచ్. రవి కుమార్, నర్సింలు, శేఖర్ నాయుడు, కర్రి నాని తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీడీఓ వి. శ్రీనివాసవర్మ



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున చెరువులు మత్తడి పొంగుతున గురువన్నపేట గ్రామం లోని చెరువులను, డామేజ్ అయిన కాలువ లను పంచాయతీ కార్యదర్శి చిలుక కరుణాకర్ తో కలిసి పరిశీలించి ప్రజలు ఇళ్లలోనేఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకి రావొద్దని తగు జాగ్రత్తలుతెలియజేసారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, ఇళ్లలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామ పంచాయతీ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చెప్పట్టాలని,డ్రై డే కార్యక్రమాలు చేయాలని అంగన్వాడీ లు,ఆశ కార్యకర్తలు, గ్రామ సిబ్బంది అప్రమత్తంగాఉండాలని, పిల్లలు చెరువులు వాగులు ఉన్న ప్రాంతాల వైపు వెళ్లకుండా చూడాలని తెలియజేశారు.వీరివెంట పి.ఆర్,ఎ ఈ శివ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కనకయ్య, కారోబార్ పర్శరాములు తదితరులు గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ బీసీ ప్రజా సంఘం ఆవిర్భవ దినోత్సవం



**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ బీసీ ప్రజా సంఘం రెండవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ ఓ సిటీలోని తెలంగాణ బీసీ ప్రజా సంఘం తాత్కాలిక కార్యాలయం లో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు

రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సంఘం జెండా ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయనీ భరత్ మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడ్డ తెలంగాణ బీసీ ప్రజా సంఘం రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందనీ రెండు సంవత్సరాలో అనేక బీసీ ఉద్యమాల్లో పాల్గొని ప్రతి ఒక్క బీసీ ఉద్యమానికి తన వంతు పాత్ర ఉందని అన్నారు. రానున్న రోజుల్లో బలమైన శక్తిగా అవతరించి బీసీలు అభివృద్ధికి పాటుపడదామని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర నాయకులు.వాసం సాంబయ్య, వాసం సురేష్, అధ్యక్షురాలు తురాయి రజిని,వరంగల్ నగర అధ్యక్షులు గొగ్గల సాంబయ్య, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

## ప్రమాదాలకు నిలయంగా నాగారం,సుధనపల్లి రోడ్డు

**ప్రభుత్వాలు మారిన అభివృద్ధికి నోచుకోని రహదారులు**





**వరంగల్,అక్షిత బ్యూరో:** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సుదనపల్లి, నాగారం గ్రామాల మధ్యలో గల రోడ్డు అకాల వర్షాలకు గుంతల మాయమై ప్రమాద కరంగ మారింది. సుదనపల్లి గ్రామస్తులు నిత్యం ప్రయాణం చేసే రోడ్డు గుంతల మయంగ మారి ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలి అంటే ఏలాంటి ప్రమాదం జరుగుతోందో అని గ్రామస్తులు బయదొలనకు గురి అవుతున్నారు. మారేది ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం అని గ్రామస్తులు అంటున్నారు, ప్రజా ప్రతినిధులు మారుతున్నారు గాని అభివృద్ధి మాత్రం శూన్యం అని గ్రామస్తులు అంటున్నారు. ప్రభుత్వాలు స్పందించి ప్రజా సమస్యలు తీర్చడంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు గ్రామాల మధ్య రోడ్లను మరమ్మత్తులు చేయించి మాట నిలబెట్టుకోవాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని ప్రజలు నిర్ణయించుకున్నారు.




# ప్రణాళిక లేకనే యూరియా కొరత

**రైతుల ఇబ్బందులను తొలగించాలి**

**ప్రబలే విషజ్వరాలను అరికట్టాలి**

**బత్తాయి రైతులను ఆదుకోవాలి**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం వివక్ష వైఖరి చూపడం, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వలన, బఫర్ స్టాక్ లేనందున ఖరీఫ్ సీజన్ రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని ఇందులో ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు తప్ప దేశ ప్రజల, రైతు అభివృద్ధి లేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వాలు లేని రాష్ట్రాలలో రాజకీయ కక్షతో పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ముందుగానే బఫర్ స్టాక్ నిల్వ చేసుకోవాల్సినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అలా చేసుకోకపోవడం వల్ల ఇప్పుడు యూరియా కొరత ఏర్పడిందని, దీనివలన రైతులు క్యూలో రోజుల తరబడి నిలబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన యూరియా తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అనేక ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైనారన్నారు. విషజ్వరాలు, డెంగు, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకి పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు సరిగా లేక చనిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య బృందాలను పంపించి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసర మందులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. జ్వర పీడితులతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కిక్కిరిసి పోతున్నాయని తెలిపారు. గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా మొబైల్ టీంలు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో స్థానిక సంస్థలు లేకపోవడం కారణంగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దానిని మెరుగు పర్చాలన్నారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని రోజురోజుకు బత్తాయి పంట సాగు తగ్గిపోతుందన్నారు. ప్రభుత్వం బత్తాయి పంటకు గిట్టుబాటు ధర కల్పించక, మార్కెట్ లేక, రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వక బత్తాయి రైతులు నష్ట పోతున్నారని చెప్పారు. బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, వన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతం రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రేమిడాల పరుశురాములు, నాయకులు అప్పారావు, నగేష్, పి.అశోక్, పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద కుంకుమ పూజలతో పోటెత్తిన మహిళలు

**కోదాడ అక్షిత ప్రతినిధి:** మూడవరోజు పట్టణం లోని గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపం వద్ద మహిళలకు కుంకుమ పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఆ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజా కార్యక్రమాలు విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు పట్టణ ప్రజలు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారు ఆశీస్సులు తీసుకోవాలన్నారు పూజలో పాల్గొన్న మహిళా భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు అనంతరం తీర్థప్రసాదాలు అందించారు గణేష్ మండపం వద్ద రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ







అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# శేరిలింగంపల్లి నియోజకవర్గ, సమస్త ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు...

### పి.ఎ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..



**శేరిలింగంపల్లి అక్షిత న్యూస్:** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వజనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు అని గాంధీ తెలియజేసారు.పండుగను చక్కటి వాతావరణంలో కుటుంబసభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిధంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని పి ఎ సి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,మారబోయిన రాజు యాదవ్, ప్రసాద్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, రాజుయాదవ్ ల తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# తెలుగు భాష ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందాలి

### భాషా బోధకులకు సన్మానం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు ఆచార్య గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా తెలుగు భాష బోధకులను మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయ పతంజలి యోగ గురూజీ పోలిశెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యామిని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగు భాష ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందాలని దానికోసం పోరాటం చేసిన మహానుభావుడు అయినా గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఈరోజు మనము అందరం తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటున్నామని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా పండితులు మరియు విద్యాలయాల్లో తెలుగు బోధించే ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతలుగా గుడిపాటి కోటయ్య, మధుసూదన్ రెడ్డి, కృష్ణవేణి, శోభారాణి, ఇందిర, ప్రవంతిలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కే రాచయ్య, గోవర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, నరేందర్, సూర్యారావు, వరలక్ష్మి, శివశంకర్, సుజాత, సుస్మిత, తులసి, వీరారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఐబిలో పోయినటువంటి రైతుల భూములకు పట్టాలు కల్పించాలి

### గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం..



**డిండి / అక్షిత ప్రతినిధి :** మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా డిండి పట్టణానికి శుక్రవారం నేనావత్ బాలు నాయక్ ఆయా కాలనీలలో పలు సమస్యలు తెలుసుకోవడానికి వచ్చారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డిండి మండల కేంద్రంలోని ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి సమస్య ఐబి భూములని ఆ రైతులకు పట్టాలు ఇచ్చే విదంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే బాలు నాయక్ వినతి పత్రం ఇచ్చారు.అదేవిధంగా రోడ్డుపై నివాసం ఉంటూ తాత్కాలిక రేకుల షెడ్లు వేసుకుని వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలని, అంగడి బజారు లొ నిర్మించిన సీసీ రోడ్ కు ఇరు వైపుల డ్రైనేజీ నిర్మించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని గ్రామంలోని కోతుల సమస్య ఎక్కువగా ఉన్నందున వాటిని అరికట్టాలని గ్రామంలో గల గ్రామదేవతలు అయినా బొడ్రాయి కోటమైసమ్మ పోచమ్మ గుడుల వద్ద గ్రామం ఏర్పడ్డప్పుడు కేటాయించిన స్థలానికి హద్దులు ఏర్పాటు చేసి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరారు.స్మశానా వాటికలో ఎలాంటి మౌలిక వసతులు లేనందున మరమ్మతులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఏ.టీ. కృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు సింకారు సైదా, మాజీ ఎంపీటీసీ రాధిక, బాధమోని సాయి గౌడ్,గాయాల రాఘవేంద్ర, నోముల సాయి యాదవ్, అనేష్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అందించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే

### యూరియా కొరత లేకుండా
### తక్షణం రాష్ట్ర కోటను విడుదల చేయాలి
### గురుజ రామచంద్రం
### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం
### జిల్లా ప్రధాన కార్యదర్శి





**మునుగోడు,అక్షిత ప్రతినిధి:** యూరియా రైతులకు అందించే బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని మునుగోడు మండల కేంద్రంలో సిపిఐ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టి కేంద్ర ప్రభుత్వం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, వ్యవసాయ రంగంపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు రైతులకు అడుగు మందు యూరియా అత్యంత అవసరమని అన్నారు. ఆరుగాళ్ళం కష్టపడి పండిద్దామన్న పంటకు సరైన ఎరువులు యూరియా అందుబాటులో లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణం చొరవ తీసుకొని వ్యవసాయ పరపతి సంఘాలలో రైతులకు సరిపడా అడుగు మందు, యూరియాలను నిల్వ ఉంచాలని, ప్రతి రైతుకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. మరోవైపు అధికారుల వైఫల్యం కారణంగా ప్రైవేటు వ్యక్తులు తక్కువ ధరకు ఉన్న యూరియాను బ్లాక్ మార్కెట్ తరలించి అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు. రైతులు గత్యంతరం లేక ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సిన అవసరం పరిస్థితి నెలకొందన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వ%ఈ %రైతులకు సరిపడా యూరియా , అడుగు మందులు నిల్వ ఉంచి రైతులకు సబ్సిడీ మీద ఎరువుల అందించాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏరియల్ సర్వే చేసి నష్టపోయిన రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలని, రైతులను ఆదుకోవాలని, ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి ప్రభుత్వ కట్టించాలని వారి డిమాండ్ చేశారు. తదనంతరం మండల తాసిల్దార్ నేలపట్ల నరేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య,మునుగోడు మాజీ వైస్ ఎంపీపీ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్లూరి నరసింహ, మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకన్న,జిల్లా కౌన్సిల్ సభ్యులు బి. లాలు, రైతు సంఘం మండల నాయకులు బండమీది యాదయ్య, మందుల పాండు,మండల కార్యవర్గ సభ్యులు వి. వెంకన్న, బి. మల్లమ్మ, దుబ్బ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో శ్యామ్ సుందర్ కు పీహెచ్ డీ...



పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మంచి శ్యామ్ సుందర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు.బెంజోక్సాజోల్స్, బెంజోథియాజోల్స్, థియాజోలిడినియోన్స్ యొక్క సంశ్లేషణ,లక్షణం, థియాజోలిడినియోన్ భాగం యొక్క జీవసంబంధమైన,డాకింగ్ అధ్యయనాలపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.పర్యావరణ అనుకూల రసాయన శాస్త్రం, ఔషధ రసాయన శాస్త్రం.. రెండింటిలోనూ ఈ అధ్యయనం ద్వారా గణనీయమైన కృషి చేశారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.తేలికపాటి, గది ఉష్ణోగ్రత పరిస్థితులలో పునర్వినియోగపరచదగిన సిలికా మద్దతు గల ఫాస్ఫోమోలిబ్డిక్ యాసిడ్ ఉత్ప్రేరకాన్ని ఉపయోగించి డాక్టర్ శ్యామ్ సుందర్ బెంజోక్సాజోల్స్, బెంజోథియాజోల్స్ ను సంశ్లేషణ చేయడానికి సమర్థవంతమైన పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు.ఈ వినూత్న ప్రక్రియ సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే వేగవంతమైన ప్రతిచర్య సమయాలు,అధిక దిగుబడి, పర్యావరణ అనుకూల ప్రయోజనాలను అందిస్తోందన్నారు.ఈ అధ్యయనం తరువాతి దశలో, డాక్టర్ శ్యాం నూతన థియాజోలిడిన్-2,4-డయాన్ ఉత్పన్నాల శ్రేణిని రూపొందించి, సంశ్లేషణ చేసినట్టు తెలిపారు. వాటిలో చాలా గ్రామ్-పాజిటివ్ వ్యాధికారకాలకు వ్యతిరేకంగా శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ చర్యను చూపించాయని,తదుపరి తరం యాంటీ బాక్టీరియల్ ఏజెంట్ల అభివృద్ధికి కొత్త అవకాశాలను ఇస్తున్నాయని వివరించారు.ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం,పలు ఇతర విభాగాధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



నడిగూడెం, అక్షిత న్యూస్: మండలంలోని రామాపురం గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమిక (హెచ్ డబ్ల్యు) పాఠశాల లో ఆరు వేల విలువగల మైక్ సెట్ ను అదే గ్రామానికి చెందిన గుజ్జ స్వప్న పిచ్చయ్య దంపతులు బహుకరించారు.స్వప్న ప్రైమరీ విద్యాభ్యాసం ఇదే పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం హైదరాబాదులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సొంత గ్రామంలోని పాఠశాల మీద ప్రేమ అభిమానం తో ఈ మైక్ సెట్ ను బహుమతిగా ఇచ్చినందుకు చాలా సంతోషం గా ఉందని తెలిపారు.పిల్లలు అందరు క్రమశిక్షణ తో పాటు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు..రాబోయే రోజులలో పాఠశాల విద్యార్థులకు కావాల్సిన సామాగ్రి అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపయ్య, ఉపాధ్యాయుడు ఏడుకొండలు స్వప్న పిచ్చయ్య లను అభినందించి సన్మానించారు.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

### సమాచార హక్కు చట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ. శ్రీనివాస్ రావు



వరంగల్, అక్షిత బ్యూరో: ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు పేర్కొన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం 2005పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పి ఐ ఓ, ఆపిలెట్ అధికారులకు అవగాహన సదస్సు జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్ లు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

అనంతరం రాష్ట్ర సమాచార కమిషనర్లు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు.

అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు.

అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఇందులోని అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన



పెంపొందించుకోవాలన్నారు.

ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో వరంగల్ జిల్లా ఒకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సకాలంలో పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు.

గత మూడు సంవత్సరాల నుండి 17వేల ఆర్టిఐ కేసులో పెండింగ్లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టి కేసులను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతోందని అన్నారు. పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదుద్దేశంతో వినియోగించుకోవాలన్నారు. అధికారులు చట్టం పట్ల భయం వీడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని తెలిపారు. ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు 4-1బి, సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయి అన్నారు.

పారదర్శకత జవాబుదారీతనంతో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు , ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలని సూచించారు. జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యేలా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు . ఆర్టీఐ యాక్ట్ లో 31 సెక్షన్లు 6 చాప్టర్లు ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు.

సామాన్య ప్రజలకు నిబంధనలకు లోబడి సమాచారం అందించాలని తెలిపారు. చట్టాన్ని పక్కాగా అమలు చేసేందుకు మే నెలలో కొత్త కమిషనర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో గత సంవత్సరం నుండి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు.

రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు అధికారులకు ఆర్టిఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సమాచార హక్కు చట్టంపై పిఐఓ, జిల్లా అధికారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కరణ, పెండింగ్ గురించి తెలుసుకొని, పిఐఓ, అధికారుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్లను వరంగల్ ప్రఖ్యాతి గాంచిన చేనేత దర్రి బహుకరించి శాలువ, మెమెంటోలతో సన్మానించారు. జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి షేక్ సలిమ, అంకిత్ కుమార్ లు శాలువలతో సత్కరించారు.

సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై ఆర్టీఐ కమిషనర్లు విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓలు, వివిధ శాఖల పిఐఓ లు, అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతకు ప్రాధాన్యత వినియోగదారుల ఆకర్షణే లక్ష్యం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా





భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత న్యూస్: ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సరుకులు అందించడం ద్వారానే వ్యాపారాభివృద్ధి సాధ్యమని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, జిల్లా పోలీస్ అధికారి రోహిత్ రాజ్ అన్నారు. పట్టణంలోని ఎంజి రోడ్డులో శుక్రవారం ప్రారంభమైన న్యూ బిగ్ బజార్ లో పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రైవేట్ మార్కెట్ వ్యవస్థలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పేద, మధ్యతరగతి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని న్యాయమైన ధరలు నిర్ణయించాలని సూచించారు. చిన్న వ్యాపారులు, కూలీ వర్గాల ప్రయోజనాలను కాపాడే విధంగా వ్యాపారం సాగితేనే సమాజానికి ఉపయోగం కలుగుతుందని పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణం వ్యాపార, వాణిజ్య రంగంలో వేగంగా ఎదుగుతుందనీ, ఇలాంటి కొత్త సంస్థలు స్థాపనవడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడ్డారు.

అలాగే వ్యాపారులు లాభాపేక్షతో పాటు సామాజిక బాధ్యతను కూడా మరిచిపోకూడదని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని బస్టాండు ఏరియాలో ఏర్పాటు చేసిన 'గోదావరి వంటకాలు' స్వీట్స్ షాప్‌ను ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి. సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.